Regd. No M. 1118

సంపుటం 48 సంచిక 75

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

30342



గురువారం 15-6-1961 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

వగ్గనాలపై ఆధారపడి నిరాయుధీకరణకు అమెరికా ఒప్పుకోదు

రష్యా-చైనాల్లో ఏం జరుగుతున్నదీ తెలియాలని రస్క్ స్పష్టీకరణ

ఆయుధాల పోటీనివారణకు అధ్యక్షుడు కెనెడీ శాయశక్తులా ప్రయత్నిస్తారని హామీ

వాషింగ్టన్, జూన్ 15: సోవియెట్ ప్రధాని శ్రీ నికితా క్రుశ్చేవ్‌తో వియన్నాలో జరిపిన సంప్రతింపులు ఆశాజనకంగా లేనిమాట వాస్తవమే అయినా, అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ ఆయుధాలపోటీని తుదముట్టించటానికి ప్రయత్నాలు తీవ్రంగా చేయగలరని అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్ రస్క్ నిన్న వెల్లడించారు.

నిరాయుధీకరణ అమలుచేస్తామని సోవియట్ సమాఖ్య మూలు వాగ్దానం చేసినంత మాత్రాన అమెరికా సాధారణ నిరాయుధీకరణకు అంగీకరించదని శ్రీ రస్క్ వివరించారు.

విదేశాంగశాఖ బడ్జెట్‌లో ప్రజాప్రతినిధుల సభ ఆమోదించిన కోతి మొత్తాన్ని పునరుద్ధరించవలసిందిగా సెనెట్‌లో అప్రోప్రియేషన్ కమిటీని అభ్యర్థించే సందర్భంగా శ్రీ రస్క్ పై విధంగా అన్నారు.

ఈ వేసవిలో జరుగనున్న సమితి సర్వ ప్రతినిధి సభలో సాధారణ నిరాయుధీకరణపై చర్చ జరుగవచ్చునని శ్రీ రస్క్ సూచించారు.

ప్రస్తుత ఆయుధాల పోటీవల్ల అస్థిత్వం, భద్రతా రాహిత్యం అనే విషయాలే ఉంచి ఏ విధమైన పొరపాటులు గానీ, పొరపాటు అంచనాగానీ, లేక కావాలనే చేసినదుర్యగానీ ప్రపంచాన్ని విధ్వంసం చేయగలదని ఆయన హెచ్చరించారు.

అకస్మాత్ దాడులు, అనుకోకుండా ప్రారంభమయ్యే యుద్ధాలు, నిరాయుధీకరణ పర్యవేక్షణ మున్నగు విషయాలను విదేశాంగశాఖలోని నిరాయుధీకరణ నిర్వహణ విభాగం పరిశీలిస్తున్నదని శ్రీ రస్క్ అన్నారు.

అంతర్జాతీయ హామీలను అమలు పరుచటానికి అనువైన దళాలను మినహాయించి, నిరాయుధీకరణ ద్వారా ప్రపంచశాంతిని సృష్టించాలని అమెరికా ఆశయం అని శ్రీ రస్క్ అన్నారు.

ఆఫ్రికాలో తగినంతగా దౌత్య సంబంధాలు పెంపొందించు కోవటానికి అనువైన విధానాలను మంజూరు చేయమని శ్రీ రస్క్ ఆ ప్రాప్రియేషన్ కమిటీని ప్రత్యేకంగా అర్థించారు. ఆఫ్రికా ఖండం విపరీతమైన వేగంతో పరిణతి చెందుతున్నదనీ ఆఫ్రికా రాజ్యాలకు అమెరికా లక్ష్యాలూ విధానాలు తెలియ చెప్పటం అత్యంతముఖ్యమైనదనీ శ్రీ రస్క్ వివరించారు.

నిరాయుధీకరణ విషయంలో పరిణామాలు చాలనిరుత్సాహకరంగా ఉన్నాయని శ్రీ రస్క్ అభిప్రాయపడ్డారు.

రష్యా-చైనా కూటమిలో ఆయుధాల విషయాలలో ఏమి జరుగుతున్నదో అనే విషయంపై ప్రపంచం హామీలు కోరుతున్నది కాని రష్యనులు అలాంటి హామీ లేవీ ఇచ్చే సూచనకూడా లేదు అని శ్రీ రస్క్ అన్నారు.

అణ్వాయుధ పాటవరీపతుల నిలుపుదల, నిరాయుధీకరణ, సమితి వ్యవహారాల నిర్వహణకు రాజ్యత్రియ సంఘాన్ని నియమించాలని రష్యా కోరుతున్నదనీ ఈ సూత్రం విషయంలో రష్యా పట్టు సడలించకపోతే అభివృద్ధి శీఘ్రంగా జరుగదనీ శ్రీ రస్క్ అన్నారు.

ఈ సంవత్సరం ఆకురాలు కాలంలో విశ్వరాజ్యసమితిలో నిరాయుధీకరణపై ప్రధానమైన చర్చ జరుగగలదని రష్యా ప్రకటించిందనీ అయితే ఇలాంటి విషయంపై చర్చకు సమితి సరియైన ప్రదేశంకాదనీ శ్రీ రస్క్ అన్నారు.

నిరాయుధీకరణ విషయంలో పేపరులో ఒక సమావేశం ఏర్పాటు చేసి విషయంలో ఈ నెలలో పాశ్చాత్య రాజ్యాలవారు రష్యా అభిప్రాయం తెలుసుకొనగలరని శ్రీ రస్క్ అన్నారు.

నిరాయుధీకరణపై వచ్చేవారం చర్చలు

న్యూయార్క్, జూన్ 14: అమెరికా రష్యాల మధ్య నిరాయుధీకరణ చర్చలు వచ్చేవారం ప్రారంభం కానున్నాయని సోవియట్ రష్యా ప్రకటించింది.

వచ్చేవారం వాషింగ్టన్‌లో తాము నిరాయుధీకరణపై ప్రాథమిక చర్చలు ప్రారంభించగలమని సోవియట్ విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ వెలారిన్ జోరిన్ నేడు ప్రకటించారు. ఈ చర్చలలో ఉభయపక్షాలు ఫలప్రదం కాదగిన సంప్రతింపుల పునరుద్ధరణకు మార్గాలు అన్వేషించటం జరుగుతుందని శ్రీ జోరిన్ అన్నారు.

అమెరికా నిరాయుధీకరణ సంఘం అధ్యక్షుడు శ్రీ జె. జె. మెక్లోయ్ ఈ సంప్రతింపులలో అమెరికా పక్షాన పాల్గొనవున్నారని అధికారరీత్యా తెలియవచ్చింది. వచ్చే సోమవారం నాడు చర్చలు ప్రారంభం కాగలవు.

అమెరికా పత్రికా విలేఖరులు ఏర్పాటుచేసిన ఒక విందులో ప్రసంగిస్తూ శ్రీ జోరిన్ భద్రతామండలి సమావేశాలలో [illegible] బాయ్కాట్ గల్ ను అభిశంసించే తీర్మానానికి బ్రిటన్ ఫ్రాన్సులు ఓటు చేయలేదని అంటూ బలప్రయోగం విషయంలో సమితి తీర్మానాన్ని అమలు పరుచకుండా బలప్రయోగాన్ని అడ్డుపడుతున్నారని అన్నారు.

రాజకీయాలజోలికి పోతే కొరడాదెబ్బలు

రావల్పిండి, జూన్ 14: పూర్వం రాజకీయాలలో పాల్గొన్నవారొకరు మళ్లీ రాజకీయ కార్యకలాపాలు ప్రారంభించ ప్రయత్నించినందుకు పెషావర్‌లోని సైనిక న్యాయస్థానం ఆయనకు 10 కొరడా దెబ్బలు శిక్ష విధించింది. ఇదికాక 9 నెలలు కఠిన బైదు. 5 వేల రూపాయలు జుల్మానా కూడా విధించింది.

ఇదే 'నేరానికి' ఇంకో ఇద్దరికి కూడా కఠినశిక్షలు, జుల్మానా విధించబడ్డది. వీరు ముగ్గురూ కూడా పూర్వపు జాతీయ అవామీ పార్టీకి చెందినవారే.

నెహ్రూను బెదిరిస్తూ ఆకాశరామన్న లేఖలు

యువకునిపై నేరారోపణ

కాన్పూర్, జూన్ 14: ప్రధాన మంత్రిని ఏమో చేస్తానని భయపెట్టాడన్న ఆరోపణపై ప్రేమ్ నారాయణ్ నుప్తా అనే ఒక యువకుణి స్థానిక మేజస్ట్రేటు కోర్టులో నేడు హాజరుపరిచారు.

దౌర్జన్యానికి దిగుతానని బెదిరిస్తూ ప్రధానమంత్రి శ్రీ నెహ్రూకు యీ యువకుడు ఆకాశరామన్న ఉత్తరాలు వ్రాశాడని నేరారోపకులు ఆరోపించారు.

ఈ అభియోగాన్ని జూన్ 23 న విచారిస్తానని మేజస్ట్రేటు పేర్కొన్నారు.

అధికార భాషా సమస్య

డా॥ లోహియా సూచన

హైదరాబాదు, జూన్ 13; అధికార భాషగా ఆంగ్లాన్ని కొనసాగించాలా లేక హిందీని ప్రవేశపెట్టాలా అనే సమస్యను రాష్ట్రాలకు వదలివెయ్యాలని సోషలిస్టు నాయకుడు డా॥ లోహియా నేడిక్కడ తెలియజేశారు.

డా॥ లోహియా పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ హిందీ, ఇంగ్లీషు భాషా సమస్యపై చర్చించడం యికముందు నిష్ప్రయోజనము, నిష్ఫలమూనని అన్నారు. ఇతిగులు ఇంగ్లీషును రద్దు చేయడం చూచి, ఇంగ్లీషు కొనసాగించడానికి వారికి పూర్తి స్వేచ్ఛ వుండాలని డా॥ లోహియా అన్నారు.

ఇంజనీర్ల విషయంలో రష్యా అధికృతి

మాస్కో, జూన్ 15: రష్యాలో సాధారణ అమెరికాలో కంటే మూడింతలమంది ఇంజనీర్లు తయారవుతున్నారని ప్రధాని క్రుశ్చేవ్ నిన్న ప్రకటించారు.



మనిలా ఒడంబడిక లావోస్‌కు వర్తించరాదు

నవలావోస్ లక్ష్యాలపై సౌవన్నా, సౌఫనౌవాంగ్ లస్పష్టీకరణ

జెనీవా, జూన్ 15: లావోస్ మహాసభలో తటస్థ విధాన వర్గనాయకుడు సౌవన్నా ఫూమా రాకుమారుడు నిన్న తొలిసారి ప్రసంగిస్తూ లావోస్ స్వాతంత్ర్యానికీ, తాటస్థ్యానికీ విరుద్ధమైన ఒప్పందాల నిబంధనలు, ముఖ్యంగా ఆగ్నేయ ఆసియా రక్షణవ్యవస్థ నిబంధనలు వర్తించనివిగా ప్రతినిధులు పరిగణించాలని కోరారు.

పథేట్ లావో నాయకుడు సౌఫనౌవాంగ్ ప్రసంగిస్తూ నవలావోస్ మనిలారక్షణవ్యవస్థ రక్షణను తిరస్కరించగలదన్నారు.

నిన్నటి సమావేశం 135 నిమిషాల సేపు జరిగింది, కేడు గ్రీన్ విచ్ కాలమానంప్రకారం సాయంకాలం నాలుగు గంటలకు తిరిగి దర్బులు జరుగుతాయి.

నేటి ఉదయం శ్రీ పెక్డొనాల్డ్ (బ్రిటన్) సౌవన్నా రాకుమారునితో సంభాషణలు జరుపుతారు.

వచ్చేవారంనుంచి చతుర్థశిరాజ్య ప్రతినిధులు ప్రాక్పశ్చిమరాజ్యల ప్రతినిధుల ప్రతిపాదనలపై సమగ్ర చర్చలు ప్రారంభించగలరు.

విదేశ సైన్యాల నిష్క్రమణ

లావోస్ తటస్థవిధానవర్గ నాయకుడు సౌవన్నా ఫూమా రాకుమారుడు మొట్టమొదటిసారి నిన్నటిసమావేశంలో ప్రసంగిస్తూ "విదేశసైన్యాలను మాగడ్డపైనుండి నివ్వమనీ; విదేశ సైనిక స్థావరాలకు మా దేశంలో స్థానంలేదు" అని అన్నారు.

ఆయన ఇంకా ఇలా ప్రసంగించారు.

"శాంతి, తాటస్థ్యం, ప్రాదేశికాధికారరక్షణఅతిముఖ్యమైనవి. మున్ముందు మేము మా తాటస్థ్య విధానాన్ని ప్రకటించి సైనికవ్యవస్థలలో చేరే ఉద్దేశం లేదని సువిదితం చేయ్యదలచాము.

"చతుర్థశిరాజ్యమహాసభ సత్ఫలితాలనివ్వగలదని, జూరిక్ వోకినివారం జరిగే లావోషియన్ అగ్రనాయక సమావేశం ఈ సభకు ఒకే ఒక ప్రతినిధి వర్గాన్ని పంపకలుగుతుందని ఆశిస్తున్నాను.

"లావోస్‌లో సాధారణ ఎన్నికలపై అజమాయిషీ వహించవలసిందని, ఆ సమయంలో సానికాధికారులతో సహకరించి లావోస్ సర్వసౌకర్య ప్రతిపత్తిని గౌరవించవలెనని అంతర్జాతీయ యుద్ధ విరమణ సంఘానికి తెల్పవలసిందిగా కోరుతున్నాను.

"ఈ సమావేశం లావోస్‌కు సంబంధించిన అంతర్జాతీయ అంశాలను మాత్రమే పరిశీలించాలి.

"యుద్ధ విరమణ గురించి తేల్చుకోవలసింది లావోషియనులే. ఈ లక్ష్యంతోటే నామాన్‌లో చర్చలు జరుగుతున్నవికూడా.

"లావోషియనులు తమకు తామే పరిష్కరించుకోలేని అంశాలు వుంటే అజమాయిషీ సంఘం సహాయాన్ని అభిలషించగలము. ఈ సంఘం లావోస్ నుంచి సైన్యాల ఉపసంహరణను తనిఖీ చెయ్యాలి; ఆయుధాల సప్లయి, మందుగుండు సప్లయి కంట్రోలు చెయ్యాలి; దేశ వ్యవహారాలలో విదేశీయుల జోక్యాన్ని అరికట్టాలి. సాధారణ ఎన్నికలను తనిఖీ చెయ్యవలసిందని మేము కోరినా కోరవచ్చు.

"లావోస్ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు, తటస్థ ప్రతిపత్తికి భంగం కలిగితే ఈ సమస్యకు సంబంధించిన రాజ్యాలు సంప్రతింపులు జరుపవచ్చు.

దక్షిణ వియత్‌నామ్ సూచన

దక్షిణ వియత్‌నామ్ విదేశాంగ మంత్రి శ్రీ వూవాన్‌మావ్ ప్రసంగిస్తూ లావోషియన్ అధినాయక సమావేశం ఫలితాలు తెలేవరకు నిరీక్షించదగునని, ఈలోగా యిక్కడి ముఖ్య విషయాలను చర్చించ నవసరంలేదని అన్నారు.

సోమవారంనాడు బ్రిటన్, రష్యాలు సంయుక్తంగా అజ్మాయిషీ సంఘానికి పంపిన ఆదేశాలలో కొత్తి అంశాలేవీ లేకపోవడంపట్ల విచారం ప్రకటించారు.

పథేట్ లావో నాయకుని అభ్యర్థన

అనంతరం పథేట్ లావో నాయకుడు ప్రిన్స్ సౌఫనౌవాంగ్ ప్రసంగిస్తూ ఇతను ఆశయాలను యిలా వివరించారు:

"లావోస్ ఏ సైనిక రక్షణ వ్యవస్థలోను సంబంధం పెట్టుకోరాదు. లావోస్ భూమికై ఏ విదేశీ సైనిక స్థావరంవుండ వీలులేదు. దురాక్రమణ సాగించేందుకు మా భూభాగాన్ని వినియోగించరాదు.

"ఆగ్నేయ ఆసియా రక్షణ వ్యవస్థ యివ్వదలచిన రక్షణయేమీ మాకక్కర్లేదు. కాగా లావోస్ నుంచి విదేశీ సైనిక సిబ్బంది వెంటనే తరలిపోవాలని కోరుతున్నాము కూడా.

నామాన్ సభలో గందర గోళం

నామాన్ (లావోస్), జూన్ 14: ఇక్కడి జరుగుతున్న శాంతిసంప్రతింపులలో అంతర్జాతీయ యుద్ధవిరమణ సంఘం ప్రతినిధులు పాల్గొనడం అంగీకరించబోమని వామపక్షీ ప్రతినిధులు, తటస్థవిధానవర్గంవారు నేడు విదితం చేశారు.

లావోసులోని మూడు ప్రధానవర్గాల సైనిక ప్రతినిధుల సమక్షంలో ఒక ప్రకటన చదవడానికి అజ్మాయిషీ సంఘంలోని భారతప్రతినిధి కోరడం తీవ్ర వాదోపవాదాలకు దారితీసింది.

ఆ ప్రకటనను ఇతర మార్గాల ద్వారా అందచెయ్యాలని, చర్చలు మూడుపక్షాల విషయాలకుమాత్రమే పరిమితమైవుండాలని పథేట్ లావో ప్రతినిధులు వాకుచ్చారు.

వియన్‌తియన్ ప్రభుత్వప్రతినిధులకు, పథేట్ లావో ప్రతినిధులకు తీవ్ర వాదోపవాదాలు జరిగినమీదట భారత ప్రతినిధి ఆ ప్రకటనను చదివివేశారు.

అందులో ఇలా వుంది:

'జూన్ 16 వ తేదీనుంచి అజ్మాయిషీ సంఘం తనిఖీబృందాలను నియోగించడానికి సర్వసిద్ధంగా వుండాలి. వాటిని ఎక్కడవుంచాలి, ఏయేప్రదేశాలను అవి సందర్శించాలి అన్న అంశాలపై వివిధ పక్షాలు ఏకీభవిస్తేనే పైకార్యక్రమానికి ఉపక్రమించాలి.

వివిధపక్షాలమధ్య అభిప్రాయభేదాలు పొడమనీవినట్లయితే వారివారి అభిప్రాయాలను పరిశీలించేందుకు అజ్మాయిషీ సంఘం సంతోషంగా అంగీకరించగలదు.

లావోషియన్‌వర్గాలమధ్య కొత్తసమాధానం పొసగనంతవరకు అజ్మాయిషీ సంఘం పరిశీలకులు నామానుకు వెళ్ళరని తెలుస్తున్నది.

భారతీయుల తరలింపు

న్యూఢిల్లీ, జూన్ 14: లావోస్‌లోని క్సాంగ్ క్సాంగ్‌లో నివసిస్తున్న దాదాపు 40 మంది భారతీయులను తరలించివేసేందుకు భారతప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలుస్తున్నది.

క్సాంగ్ క్సాంగ్ వామపక్షి దళాల ఆక్రమణలో వున్నది.

రంగూన్, జూన్ 14: గత మూడు సంవత్సరాలనుండి సైగాంనుండి తప్పించుకు వచ్చిన ఇద్దరు సైగాం ఉద్యోగులకు బర్మాప్రభుత్వం ఆశ్రయమిచ్చింది. వీరిలో ఒకరు లేబర్ ఆఫీసరు. మరొకరు ప్రభుత్వ వార్తా ప్రసారశాఖ కార్యదర్శి.

ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా

ప్రదేశ్ సంఘాలకు అఖిల భారత కాంగ్రెస్ ఆదేశం

న్యూఢిల్లీ, జూన్ 14: రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయమైపోయిన నియోజకవర్గాలకు సంబంధించి అంతవరకు వచ్చే ఎన్నికలకు అభ్యర్థుల జాబితాలను పంపవలసినదిగా అఖిలభారత కాంగ్రెసు సంఘం ప్రదేశ్ కాంగ్రెసు సంఘాలను ఆదేశించింది. ఈ సంఘాలుగానీ తమకీ జాబితాలు చేరాలని భారత కాంగ్రెసు సూచించింది.

ఈ జాబితాలను జులైలో తనిఖీ చేస్తారు. అభ్యర్థుల నిర్ణయానికి సంబంధించిన వివిధ వ్యవహారాలను కేంద్ర ఎన్నికలసంఘం ఖరారుచేసి ఆగస్టులోగా యీ అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తుందని భావిస్తున్నారు.

మీరాతా నియోజకవర్గాలకు గూడా ఆగస్టులోగా తమ తమ సిఫారసులు అందజేయవలసినదిగా భారతకాంగ్రెసు ప్రదేశ్ సంఘాలను కోరింది. సెప్టెంబర్ లోగానీ, లేదా అక్టోబర్ అరంభంలోగానీ కేంద్ర ఎన్నికల సంఘం వీటిని పరిశీలిస్తుంది.

అక్టోబర్ 4, 5, 6 తేదీలలో మధురలో జరుగనున్న అఖిలభారత కాంగ్రెసుసంఘ సమావేశం కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికను ఆమోదిస్తుంది.

ఈ ఎన్నికల ప్రణాళికలోని ప్రధాన విషయాలను భావనగర్ కాంగ్రెసు సమావేశం గత జనవరిలో ఆమోదించి ఉంది.

ఆంధ్రప్రదేశ్ పోలీస్ ఉద్యోగులకు గృహాలు

సహకార సంఘాల ఏర్పాటుకు పథకం: ఇన్‌స్పెక్టర్ జనరల్ పరిశీలన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 14: ఆంధ్రప్రదేశ్ పోలీస్‌బలానికి చెందిన అధికారులకు తదితర స్థాయిలా ఉద్యోగులకు గృహాలు ఏర్పాటు చేయటానికి ఉద్దేశించిన ఒక పథకాన్ని గురించి పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆలోచిస్తున్నారు.

ఈ పథకాన్ని అనుసరించి పోలీసు ఉద్యోగుల గృహనిర్మాణ సహకార సంఘాలను ఏర్పాటు చేస్తారు. ఈ సంఘాల ద్వారా ప్రభుత్వం నుంచి ఋణాలు సేకరించి సభ్యులకు పంపిణీ చేస్తారు.

రాష్ట్ర పోలీస్ బలంలో క్షయ వ్యాధి

రాష్ట్రపోలీసుబలంలో క్షయవ్యాధి ఏ విధంగా సోకుతున్నదీ, పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్, శ్రీ ఎ. కె. కె. నంబియార్ వివరాలు సేకరిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ వ్యాధి గనుక ప్రబలంగా ఉన్నట్లయితే దానిని నిరోధించి తగు ప్రతిక్రియలు తీసుకోటానికి యీ వివరాలు ఉపకరిస్తాయి.

ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 40 వేల మంది పోలీసులు ఉద్యోగులుగా ఉన్నారు. జిల్లాలవారీగా నివేదికలు పంపవలసిందిగా పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్, పోలీసు సూపరింటెండెంట్లు నందరినీ ఆదేశించి ఉన్నారు:

తమజిల్లా నివేదికలన్నీ అందిన తరువాత, క్షయవ్యాధి పీడితులైన పోలీసులకు డబ్బును గురించిన చింతలేకుండా పరీ అయిన చికిత్సా జరిగేటట్లు రాష్ట్రంలోని క్షయ అస్పత్రులు అన్నిటిలోను తగినన్ని పడకలను ప్రత్యేకించటానికి ఇన్‌స్పెక్టర్ జనరల్ ఏర్పాటు చేయవచ్చు.

అట్లా ప్రత్యేకించే ప్రతి పడకకు ఆహారము వైద్యచికిత్స, మందుఖర్చులు అన్నీ కలిసి పోలీసుశాఖకు సుమారు నెలకు రు 150 దాకా ఖర్చు అవుతుందని భావిస్తున్నారు శస్త్ర చికిత్సగాని అవసరమైతే మాత్రం మరికొంత దార్జి అవుతుంది.

ఐ. ఏ. యస్ పరీక్ష

ఉస్మానియా పట్టభద్రుల సంఘంచే ఉపన్యాసాలు గోష్ఠులు

ఐ. ఏ. యస్. తదితరపోటీ పరీక్షలకు కూర్చుంటున్న అభ్యర్థుల సౌకర్యార్థం, ఉస్మానియా పట్టభద్రుల సంఘం జూన్ 24 నుంచి ఉపన్యాసాలు, సదస్సులు నిర్వహిస్తుంది.

ఈ తరగతులకు హాజరు కాగోరేవారు ఉస్మానియా పట్టభద్రులసంఘ కార్యాలయంలో (ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, హైదరాబాద్) తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు. పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులు యింకా విశేష ప్రతిభలో ఉత్తీర్ణులైన యితర పట్టభద్రులకు ప్రత్యేకత ఉంటుంది. సుప్రసిద్ధులు, అనుభవజ్ఞులు అయిన ప్రొఫెసరు పర్యీదు యిస్తారు. ఎస్సేలు (వ్యాసాలు) జనరల్ నాలెడ్జ్, జనరల్ ఇంగ్లీషులపై ప్రత్యేకంగా తియారు చెయబడిన వ్యాసాలను, నోట్సును గూడ విద్యార్థులకు సరఫరా చేస్తారు.

హైదరాబాద్ కేంద్ర గ్రంథాలయం

రాష్ట్రకేంద్ర గ్రంథాలయంలో (హైదరాబాద్) మేనూసంలో 1766 మంది ఉన్నారు. వారికి 3435 గ్రంథాలను జారీచేయటం జరిగింది. 29154 మంది పాఠకులకు 14798 పుస్తకాలు యిచ్చారు. ఇక పిల్లల విభాగంలో 4495 మంది పాఠకులకు 7515 పుస్తకాలు జారీచేశారు.

ఆనందపురంలో స్వతంత్ర పార్టీ శాఖ

కోహీర్‌లోని ఆనందపురంలో స్వతంత్రపార్టీ సంఘం ఒకటి ఏర్పాటైంది. శ్రీ యస్. స్వామిదాస్ అధ్యక్షులుగాను శ్రీ పి. సెన్నయ్య కార్యదర్శిగాను ఎన్నికయినారు.

భారత్ స్కౌట్స్: వుడ్‌బాడ్జ్ కోర్సు: జడ్డిమట్లవద్ద ఏర్పాటు

భారత బాలభట సంఘానికి చెందిన బాలక హిమాలయా వుడ్ బాడ్జ్ శిక్షణ తరగతులు జూన్ 1 నుంచి 12 వరకు జడ్డిమట్లవద్ద జరిగినవి.

రాష్ట్రం అంతటినుంచి 39 మంది బాలభటులు యిందులో పాల్గొన్నారు.

హెడ్ క్వార్టర్స్ కమీషనర్ శ్రీ సయ్యద్ జలీలుల్ హసన్ (డి సి సి) ఈ శిక్షణ తరగతులను నిర్వహించారు. శ్రీయుతులు యమ్. సి. సాంబయ్య, సి. హెచ్. కె. సిద్ధాంతి, జి. యల్. నారాయణ - డిప్యూటీ కాంప్‌ఫీస్-సహాయులుగా పనిచేశారు. శ్రీ మహమ్మద్ సుభాన్ క్వార్టర్ మాస్టర్ గా వ్యవహరించారు.

ఈ శిబిరాన్ని యాపత్తూ ఆంధ్ర ప్రదేశ్ [illegible] కార్యాలయం నిర్వహించ [illegible] సమావేశానికి విద్యాశాఖ [illegible] శ్రీ జె.పి.యల్. గ్విన్, శ్రీమతి [illegible] జరైనారు.

ద్వితీయ శ్రేణిలో ఎం.ఏ, పరీక్షనెగ్గిన అంధవిద్యార్థి

బొంబాయి, జూన్ 14: 28 ఏళ్ళ అంధ విద్యార్థి, శ్రీ రత్నాకర్ రాజే, ఇటీవల బొంబాయి విశ్వవిద్యాలయం యొక్క న్యాయశాస్త్ర పరీక్షలో ద్వితీయ శ్రేణిలో వుత్తీర్ణుడయ్యాడు.

శ్రీ రాజే ఎల్. ఎల్. బి మొదటిసంవత్సరంపాసయ్యాడు. రెండవ సంవత్సరంలోకి వచ్చాడు. రాజకీయ శాస్త్రంలో అతడు పట్టభద్రుడు. ప్రతిభగల విద్యార్థి. ఆరుసంవత్సరాల క్రితం ఎస్.ఎస్.ఎల్.సి. పాసయ్యాడు. అందులో అతనికి మొత్తం 68 శాతం మార్కులు వచ్చాయి.

శ్రీ రాజేకు పాఠ్యగ్రంథాలు చదివి వినిపించటానికి ఏర్పాటు చేసుకున్న వ్యక్తికి జీతమిచ్చేనిమిత్తమై జాతీయ సంఘం, ఆంధ్రుల సంఘం శ్రీ రాజేకు ఉపకారవేతన మిచ్చింది. బొంబాయి విశ్వవిద్యాలయం, శ్రీ రాజేకు ఎం.ఏ. పరీక్షలో ఒక స్థానాన్ని ఏర్పాటు చేసింది.

ఒరిస్సా గవర్నర్‌తో విజయానంద్ చర్చ

కాంగ్రెస్ విజయంపై సింగ్‌దేవ్ వ్యాఖ్య

పూరీ, జూన్ 14: ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ విజయానంద పట్నాయక్ నేడు గవర్నరు శ్రీ సుక్కాంకర్‌ను కలుసుకొని అరగంటసేపు సంభాషించారు. మూడు గంటలసేపు ప్రభుత్వ భవనంలో వుండి మధ్యాహ్నం ఫలహారం సేవించినపిదప వెళ్లిపోయారు.

కాంగ్రెసు కార్యదర్శులలో ఒకరయిన శ్రీ సి. రాజపాగోలన్ రేపు విమానంలో కటక్ చేరుకుంటారు. శాసనసభ కాంగ్రెసుపక్ష సమావేశంలో పాల్గొంటారు. కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ కనుంగో కూడా రేపు కటక్ వస్తారు.

గణతంత్ర పరిషత్ కార్యవర్గం నేడు సమావేశం అయింది. కాంగ్రెసు విజయంగురించి వ్యాఖ్యానించమని కోరగా, శ్రీ ఆర్. యస్. సింగ్‌దేవ్, అఖిలభారతంలోనూ ఉన్న శక్తులన్నిటినీ కేంద్రీకరించటంవలన కాంగ్రెసు గెలిచిందని చెప్పారు. వోటర్లను సైతికంగా పతనంచేసిందనికూడా అన్నారు.

దక్షిణ రైల్వే

గుంతకల్లు డివిజను : టెండరు నోటీసు నెం. 53

డివిజనల్ సూపరింటెండెంట్ (వర్క్స్ బ్రాంచ్), దక్షిణ రైల్వే, గుంతకల్లు, వారు ఈ క్రింది వివరించిన పనులకు వేరువేరుగా సీలువేసిన టెండర్లను 3-7-1961 వ తేదీ సా॥ 4 గంటలలోగా అందునట్లు పంపగోరుతున్నారు.

వరుస నెం.	పని వివరము	కంట్రాక్టు సుమారు విలువ	ధరావత్తు సొమ్ము	టెండరు ఫారం ఖరీదు
		రు.	రు.	రు.
1.	నందలూరు—టైపు I నివాసగృహములు—20 యూనిట్లు కట్టుట	50,000/-	1,500/-	10/-
2.	పాకాల — నీటి వసతుల అభివృద్ధి పనులకు ...	35,000/-	875/-	10/-
3.	గుంతకల్లు—టైపు IV నివాసగృహములు—1 యూనిట్టు ; టైప్ II క్వార్టర్స్ - 9 యూనిట్లు	38,000/-	950/-	10/-

టెండరు ఫారములు జారీచేయుటకు ఆఖరు తేదీ : 1-7-61 తేదీ మధ్యాహ్నం 12 గంటలు.

డివిజనల్ పే మాస్టర్, దక్షిణ రైల్వే, గుంతకల్లు, వారికి ధరావత్తు సొమ్ము చెల్లించడానికి ఆఖరు తేదీ : 1-7-61 తేదీ మధ్యాహ్నం 2 గంటలు.

టెండర్లు తెరచు తేదీ : 3-7-61 తేదీ సా॥ 4-30 గంటలు.

ఇతర వివరములకు మరియు టెండరు ఫారములకు వాని (ఇతరులకు మార్చకూడదు) ఖరీదుక్రింద డివిజనల్ పే మాస్టరు, దక్షిణ రైల్వే, గుంతకల్లు, వారికి గాని, లేక దక్షిణ రైల్వేమీది ఏ స్టేషను మాస్టరుకుగాని పైసొమ్ము చెల్లించిన రశీదును డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్స్ బ్రాంచి), దక్షిణ రైల్వే, గుంతకల్లు, వారికి చూపించి, పొందవచ్చును.

దక్షిణ రైల్వే

నిర్మిమితముగా, బాధ్యతారహితంగా అలారము గొలుసులు లాగుటవలన ప్యాసింజరు రైళ్ళు పలుమారులు ఆగిపోవుచుండుటను తగ్గించుటకై, దక్షిణ రైల్వే వారు విధిలేక ప్రజాబాహుళ్యముయొక్క అవసరములు గమనించి, విజయవాడ-మద్రాసు సెక్షన్‌మీద నడిచే యీ క్రింద తెలిపిన రైళ్ళలో 15-4-61 నుండి మరొక 6 నెలలవఱకు ఇంటర్ కమ్యూనికేషన్స్ అపరేటస్‌ను తొలగించుటకు తీర్మానించడమైనదని ప్రకటించడమైనది.

ప్రయాణము చేయుచున్న ప్రజలందరు రైల్వే పరిపాలనతో సహకరించి, యీ మార్పులను తొలగించుటకున్ను, అంతవరకు తమకు కలిగిన యిబ్బందిని సహించవలసినదిగాను కోరడమైనది.

విజయవాడ డివిజన్
(మీటర్ గేజ్)

నెం: 262 & 261 దొనకొండ - మచిలీపట్నం పాసింజర్లు
నెం: 221 & 222 మచిలీపట్నం-హుబ్లి పాసింజర్లు (మచిలీపట్నం - దొనకొండ మధ్య)
నెం: 1029 & 1034 గుడివాడ - నర్సరావుపేట పాసింజర్లు
నెం: 1033 & 1030 మచిలీపట్నం - నర్సరావుపేట పాసింజర్లు
నెం: 265 & 266 మచిలీపట్నం - మూచర్ల పాసింజర్లు
నెం: 1043 & 1044 మచిలీపట్నం - పర్తెనపల్లి పాసింజర్లు
నెం: 1047 & 1048 గుంటూరు - దొనకొండ పాసింజర్లు
నెం: 1128 & 1129 మూచర్ల - గుంటూరు పాసింజర్లు
నెం: 225 & 226 మచిలీపట్నం - డ్రోణాచలం పాసింజర్లు (దొనకొండ - మచిలీపట్నం మధ్య)
నెం: 1045 & 1046 మచిలీపట్నం-నర్సరావుపేటఎక్స్‌ప్రెస్ /పాసింజరు

మద్రాసు డివిజన్
(బ్రాడ్ గేజ్)

నెం: MG 5, GM 6, MG 7 } మద్రాసు - నుమ్మడిపూండి లోకల్ పాసింజర్లు
నెం. GP 2 నుమ్మడిపూండి - పొన్నేరి లోకల్ పాసింజరు
నెం. 429 & 430 పొన్నేరి - మద్రాసు లోకల్ పాసింజర్లు
మద్రాసు, లేదీ... } చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు.

గొప్ప బహిరంగ వేలము

హైదరాబాద్ పబ్లిక్ గార్డన్సుకు ఎదురుగాగల "హెచ్ ఎస్ ఎ" ఆవరణలో ఉపయోగించబడిన (సెకండ్ హాండు) ట్రాక్టర్లు, బ్రేయిలర్లు, ట్రాక్టరు ఉపకరణములు, ఎద్దులు లాగే నాగళ్లు వగైరాలు, బహిరంగ వేలములో 25-6-61 ఆదివారమునాడు ఉదయం 11 గంటలనుండి విక్రయింపబడును. వేలము ఒక్కదినములోపల పూర్తికాకపోయినయెడల, మరుదినమునకూడా జరుపబడును. కొనదలచినవారు సైలయిటరులను పనిదినములలో యేవాడైన ఉ॥ 11 నుంచి సా॥ 5 గంటలలోగా తనఖీ చేసికొనవచ్చును. వేలమునకు చూపబడిన అయిటరుల పట్టీ కావలసినవారు యీ క్రింది సంతకముదారునుండి ఉచితముగా పొందవచ్చును.

పాచ్చుపాటను అంగీకరించుటకుగాని విరాకరించుటకుగాని తగిన అధికారమును స్పెషల్ ఆఫీసరు రిజర్వు చేసికొనియున్నారు. పాట యెవరి పేర కొట్టివేయబడినవారు, పాట పూర్తి మొత్తమును రొఖముగా చెల్లించవలెను.

వివరములు

సెకండ్ హాండ్ ట్రాక్టర్లు:
హాక్ ట్రాక్ ట్రాక్టర్ 45 హా. ప., మాసీహారిస్ 44 డి ఐ 45 హా. ప., మాసీహారిస్ 744 డి-పెర్కిన్స్ 45 హా ప ఇంజనుతో, జిటార్ హైడ్రాలిక్ లిఫ్ట్ 25 హా ప, జిటార్ డ్రాస్‌టెపు 25 హా ప., ఇంటర్నేషనల్ ట్రాక్టర్ టి. డి. 6 55 హా ప., టి డి 9 45 హా ప. మరియు ఫీల్డుమాస్టర్ 40 హా ప. (రెండు ట్రాక్టర్లు.)

బ్రేయిలర్లు:
రెండుచక్రముల బ్రేయిలర్లు (ఒకటన్ను కపాసిటీకలవి) టాస్కర్ బ్రేయిలర్ (4చక్రములవి) జాక్సన్ బ్రేయిలర్ మరియు 6టన్నులకపాసిటీ బ్రేయిలర్.

ఎద్దులు లాగే నాగళ్లు:
కిర్లోస్కర్, కిసాన్, భారమైనవి నాగళ్లు, మధ్యరకంనాగళ్లు.

ట్రాక్టర్ విడిభాగములు:
ఇంటర్నేషనల్ టి. డి. 6, టి. డి., డబ్ల్యు డి. 9, హానోమాగ్, ఫీల్డు మాస్టర్, పౌలర్ మాస్టర్.

సెకండ్‌హాండ్ ట్రాక్టర్ ఉపకరణములు:
సబ్‌సాయిలర్ ఫెర్గూసన్ (3), ఇంటర్నేషనల్ ట్రాక్టర్ (2).
బుష్ బ్రేకర్లు: (2) ఇంటర్నేషనల్ & టి డి 9 ట్రాక్టరునకు తగినవి.
ఎం. బి. నాగలి: ఫీల్డుమాస్టర్ (4), జిటార్ (5), లాన్‌జ్ (3), ఫెర్గుసన్ (2), ఫోర్డుసన్ (2), మాసీహారిస్ (2), ట్రాక్టర్లకు తగినవి.
డిస్కునాగళ్లు: ఇంటర్నేషనల్ లాన్‌జ్, మాసీహారిస్, హానోమాగ్, ఫెర్గుసన్ ట్రాక్టర్లకు చెందినవి.
డిస్కహారోస్: జిటార్, లాన్‌జ్, ఫెర్గుసన్, గిల్డ్‌సర్ ట్రాక్టర్లకు తగినవి.
డిస్కహారోస్: జిటార్, లాన్‌జ్, ఫెర్గుసన్, గిల్డ్‌సర్ ట్రాక్టర్లకు తగినవి.
కల్టివేటర్లు: ఫోర్డుసన్ (1) జిటార్ (1) లాన్‌జి (1) హానోమాగ్ (1) ట్రాక్టర్లకు తగినవి.
పెడెసర్: ఇంటర్నేషనలు ట్రాక్టర్ (1)
ఫెర్గుసన్ పొటాటో డిగ్గర్ (1), ఫెర్గుసన్ పొటాటో ప్లాంటర్ (1), ఫెర్గుసన్ ట్రాక్టర్ క్యాబ్స్ (2), ఫెర్గుసన్ హీస్‌పోర్డువించి (1), ఫెర్గుసన్ రాపిడ్ కట్టర్ (1), ఫోర్డ్‌సన్ బ్రే డోసర్ (1), సుబాస్‌మాడల్ పాడీ థ్రేషర్ (1), పుల్వరైజర్ (1), ఫెర్గుసన్ ఎర్తుమ్యాక్ (1), ఇంటర్నేషనల్ రోటో డిగ్ మ్యాస్పర్ (2).
సీడ్‌డ్రిల్లులు: మాస్టర్, జిటార్, ఫెర్గుసన్ ఇంటర్నేషనల్ డబ్ల్యు డి 9, హానోమాగ్ ట్రాక్టర్లకు తగినవి.
ఉప్పుచల్లుచక్రములు: గిల్డర్స్, హానోమాగ్, లాన్‌జ్, జిటార్, మాస్టర్ ట్రాక్టర్ల ముందు జతకభాగములు.

కె. వి. సుబ్బారావు,
స్పెషల్ ఆఫీసరు.

కావలెను

ఈ క్రింది ఊళ్లలో ఆంధ్రపత్రిక, పచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు న్యూస్ ఏజెంట్లు కావలెను.

ఊరు.	జిల్లా.
పెదఅవుటపల్లి	కృష్ణా
మద్దిపాడు	గుంటూరు

మేనేజరు.
ఆంధ్రపత్రిక.

వ్యాపారము

కొద్ది పెట్టుబడితో చేల సంఖ్యలో సంపాదించండి. 139 జపాను గృహ పరిశ్రమల పుస్తకం. ఇటీవలి సేకరణలు: రు. 8/-. పోస్టేజి అగ్రనం.
ANAND BOOK DEPOT,
Gol Bag. (J. 7), Amritsar.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్

రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజి, డెహరాడూన్, (లోగడ సైనిక స్కూలు) నందు ప్రవేశమునకై హైదరాబాద్ నందు 1961 ఆగస్టు 17, 18 తేదీలందు జరుపబడు పరీక్షల విషయమై :- రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజి, డెహరాడూన్‌నందు ప్రవేశము కోరు బాలురకు రాపోవు పరీక్షలు హైదరాబాద్‌లో 1961 ఆగస్టు 17, 18 తేదీలలో శిక్షకుడు, పబ్లిక్ సర్వీసు కమిషన్, హైదరాబాద్ (దక్కన్) వారిచే జరుపబడునని యిందువెంట నోటీసు యివ్వడమైనది. ఈ పరీక్షలలో వ్రాతపరీక్ష, మౌఖిక పరీక్ష రెండున్నూ వుండగలవు.

దరఖాస్తులు (డూప్లికేటులో) నిర్ణయించిన ఫారములో, సాధారణముగా ఆంధ్రప్రదేశ్‌లో నివసించుచున్న తల్లిదండ్రులు లేక పోషకులుగల అభ్యర్థులు నుండి 1961 జూలై 15వ తేదీకి మించకుండా శిక్షకుడు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్, హైదరాబాద్ వారికి అందునట్లు పంపవలెను. ఈ దరఖాస్తులవెంట అవసరమైన సర్టిఫికేట్లు జతపరచి వానిని అభ్యర్థి నివసించే జిల్లా కలెక్టరు ద్వారా శిక్షకుడికి పంపవలెను. రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజిలో ప్రవేశము కోరు అభ్యర్థులు 1962 జనవరి 1వ తేదీనాటికి 11 యేండ్లకు తక్కువ వయస్సుగాని 12 యేండ్లు నిండిన వయస్సుగాని కలిగియుండరాదు. వయోపరిమితిలో మినహాయింపులు చూపబడవు. షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు తెగల అభ్యర్థులకుమాత్రము పాలనకు రు. 1500 లు ఫీజుగాక తగ్గింపురేటులో రు. 750 లు మాత్రమే ఫీజుక్రింద వసూలుచేయబడును.

దరఖాస్తుఫారములకు, శిక్షణకోర్సు, సమానా ప్రశ్నాపత్రములు వగైరా వివరములు కావలసినవారు, శిక్షకుడు, ఎ. పి. పి. ఎస్. సి. మహాభూపాల్ బుల్డింగ్, హైదరాబాద్ వారినుండి పొందవచ్చును.

అమెరికన్ యాత్రై గుండ్లు తుపాకి, నిజమైన రివాల్వర్ వలే నేకనబడును. ప్రేల్చేటప్పుడు పెద్ద శబ్దమును కలుగజేయుచు, నిప్పు మరియు పొగయు వాకిడ్వారా బయటికి వెలువడును. ఒక లోడింగులో 50 గుండ్లు తమంతట తామే ప్రేల్చవచ్చును. అడవి మృగములను, దొంగలను భయపెట్టుటకు ప్రయోజనకరముగా నుండును. ఇది డబ్బుగలవారికి, డ్రామాలకు, సర్కసువారికి చాల అవసరము. నేడే ఆర్డరు చేయండి. లేదు చాలా అలస్యముగా నుండగలదు. ఖరీదు నెం. 777 రు. 10/- నెం. 888 రు. 15/- నెం. 999 (50 గుండ్ల రివాల్వర్) రు. 20/-ప్రతి రివాల్వర్‌తో పాటు 50 గుండ్లు ఉచితము తోటు. కేసు ధర రు. 8/- అదనం 100 గుండ్లు రు. 5/- పోస్టేజి రు. 2/-

రీటా రివాల్వరు కంపెనీ,
ఆనంద్ నగర్, బొంబాయి-26.

దక్షిణ రైల్వే

గుంతకల్లు డివిజన్ : టెండరు నోటీసు నెం. 52

డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్స్ బ్రాంచి), దక్షిణ రైల్వే, గుంతకల్లువారు, యీక్రింద వివరించిన పనులకు వేరువేరుగా సీలువేసిన టెండర్లను 26-6-61 తేదీ సా॥4 గంటలకు మించకుండా దాఖలు చేయగోరుచున్నారు.

వరుస నెం.	పని వివరము	కంట్రాక్టు సుమారు విలువ	ధరావత్తు సొమ్ము	టెండరు ఫారం ఖరీదు
		రు.	రు.	రు.
1.	తిమ్మరచర్ల—ఫుడ్ డిపార్టుమెంటుకు గానుసైడింగు కట్టుటకు ...	20,500	512	10

టెండరుఫారములు జారీచేయుటకు ఆఖరు తేదీ : 23-6-61 తేదీ మధ్యాహ్నం 12 గంటలు.

డివిజనల్ పే మాస్టరు, దక్షిణరైల్వే, గుంతకల్లు వారివద్ద ఎర్నెస్టుమని డిపాజిటు చేయుటకు ఆఖరు తేదీ: 23-6-61 తేదీ సా॥ 4 గంటలు.

టెండర్లు తెరచు తేదీ 26-6-61 తేదీ సా॥ 4-30 గంటలు.

ఇతర వివరాలు, టెండరు ఫారములు కావలసిన వారు టెండరు ఫారము ఖరీదు సొమ్మును డివిజనల్ పేమాస్టరు, దక్షిణ రైల్వే, గుంతకల్లు లేక దక్షిణ రైల్వేమీది యే స్టేషనుమాస్టరుకు గాని చెల్లించి, సదరు రశీదును డివిజనల్ సూపరింటెండెంటు(వర్క్స్ బ్రాంచి), దక్షిణరైల్వే, గుంతకల్లువారి ఆఫీసులో హాజరుపరచి పొందవచ్చును. టెండరు ఫారములు ఇతరులకు మార్చకూడదు.

ఏజెంట్లు కావలెను

ఆకర్షణీయమైన డిజైనులలో మూఆఫ్ సెట్ క్యాలండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. మంచికమీషన్ 25న. పైస్టాంపుతో వివరాలకు వ్రాయండి
AJANTA ART CALENDAR MFG CO.
Post Box No. 255, MADRAS-1.

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

టెండరు నోటీసు

30-6-62 తో అంతమయ్యే ఫసలీ సాలునందు మద్రాసు మరియు తిరుపతి మధ్య లారీలమీద సామగ్రి చేరవేయుటకు డూప్లికేటులో సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. ఇతర వివరములు కావలసినవారు దేవస్థానం సివిల్ ఇంజనీరు, తిరుపతి, వారినుండి పొందవలెను.
కడపటి దినము: 30-6-61.

సి. అన్నారావు,
టి. టి. డి. తిరుపతి 12-6-61 } ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

స్కేడ్ గరల్సు హైయ్యర్ సెకండరీ స్కూలు, రాజమండ్రి

ఈ క్రింది ఉద్యోగములకు 1-7-61 తేదీ నుండి తగినఅర్హతలుగల స్త్రీఅభ్యర్థినులు కావలెను. (1) ఒక ఎ గ్రేడ్ తెలుగు పండిట్ (3) యుస్గురు II వ గ్రేడ్ తెలుగు పండిట్లు (4) ఒక డ్రాయింగు టీచరు (5) ఒక కుట్టు టీచరు (6) ఒక సెక్రెటేరియల్ అసిస్టెంటు బికాం. బిఇడి., (7) ఒక కమర్షియల్ ఇన్‌స్ట్రక్టరెస్. సవరించబడిన స్కేళ్లు ప్రకారము జీతము, కరువుభత్యము యివ్వబడును. దరఖాస్తులు కరస్పాండెంటుకు పంపవలెను. సదరు దరఖాస్తు కాపీని రాజమండ్రిలో, రాజమండ్రి సర్కిల్, ఇన్‌స్పెక్టరెస్‌కు పంపవలెను.

కరస్పాండెంటు.

చంద్రగిరి పంచాయతీ

టెండరు నోటీసు

చిత్తూరుజిల్లా, చంద్రగిరి పంచాయతీ యేరియాలోని యీ దిగువ కనబరిచిన పనులు చేయుటకు సీలువేసిన కవర్లలో యీదిగువ సంతకము చేసినవారికి 26-6-61 సాయంకాలము 4 గంటలకు పంపుకొనవలెను. డిపాజిట్లు లేనివి, సకాలములో రానివి అంగీకరించబడవు. మిగత వివరములు ఆఫీసు పని చేయు కాలములో తెలిసికొనవచ్చును.

పనిపేరు: (1) చంద్రగిరి పంచాయతీ వారపు మార్కెటు రేకుషెడ్డులు కట్టుట. మొత్తము రు. 7000-0-0. డిపాజిట్టు రు. 350-0-0.

పనిపేరు: (2) దుబాసీ వీధి లో కక్కసుకట్టుట. మొత్తము 1100-0-0 డిపాజిట్టు రు. 55-0-0.

(Sd) కె. సుబ్బయ్య.
చంద్రగిరి పంచాయతీ
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ది కర్నాటిక్ యూనివర్శిటీ, ధార్వార్.

(మైసూరు స్టేట్)

సోషల్ అన్‌త్రాపోలజీ డిపార్టుమెంటు సోషల్ అన్‌త్రాపోలజీ మరియు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీలయందు మాస్టర్ డిగ్రీ పొందుటకు తగిన కోర్సులలో ఈ డిపార్టుమెంటు విద్య బోధించును. విద్యార్థిగాని, విద్యార్థినిగాని, పబ్లిక్ రిలేషన్సు, అడ్మినిస్ట్రేషను, సోషల్ రిసర్చు, ప్లానింగు, టీచింగ్ వృత్తి విద్యలందు అభిరూచను కలిగి, అనుసరించుటకు వీలుగా ఎం ఏ డిగ్రీలో కోర్సులు రూపొందించ బడినవి. సెమినార్లు, టుటోరియల్సు, ఫీల్డు వర్కు వనులు కూడా యేర్పాటు చేయబడినవి.

గుర్తింపబడిన ఏ యూనివర్శిటీనుండి గాని సోషల్ సైన్సులందు పట్టభద్రులయిన విద్యార్థులు లేక దానికి సమానమైన డిగ్రీ పొందియున్నవారు యీ రెండు యేండ్ల ఎం. ఏ కోర్సునకు దరఖాస్తు చేయవచ్చును. 1961-62 సెషన్‌కు కొద్దిమంది విద్యార్థులు మాత్రమే చేర్చుకొనబడుదురు.

రిజిస్ట్రారు వారి ఆఫీసునకు స్వంత అడ్రసుగల కవరు పంపి, దరఖాస్తు ఫారములు పొందవచ్చును. 1961 జూన్ 30-వ తేదీకి మించకుండా రిజిస్ట్రారు, కర్నాటక్ యూనివర్శిటీ, ధార్వార్ వారికి ప్రవేశపు దరఖాస్తులు అందవలెను.

రిజిస్ట్రారు,

హైదరాబాదు పోటీ

హైదరాబాద్, జూన్ 12: పి. రామచంద్రరావు ట్రోఫీకై జూనియర్ లకు జరిగే క్రికెట్ పోటీలకు క్రింది తేదీలు నిర్ణయించబడినవి :

హైదరాబాద్ - మద్రాసు ఆగస్టు 19,20,21. మద్రాసులో.
హైదరాబాద్ - మైసూర్ - ఆగస్టు 18,14,15 బహుశా కోలారులో.
మద్రాసు, మైసూర్ - ఆగస్టు 5,6,7 బెంగుళూరులో.

రోజాపుష్ప లేహ్యము

అతీసారం, గర్భవాతం, మలబద్ధకం, హరించక్కరగా విరోచనము తీర్థక్షణిని కలిగించును. 15 తుః డబ్బీ రు 1-4-0 పోస్టేజి రు 1-1-0 మా కార్యాలయము, కాలండరు ఉచితం.
పి. శి. ఏ. అందు కో, ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరు జిల్లా.

ప్రకటన

ఆధునిక పద్ధతులలో యంత్రపు నావలతో సముద్రపుచేట సాగించే నిమిత్తం కాకినాడ ఫిషరీసు ట్రైనింగు ఇన్‌స్టిట్యూటులో 1-8-1961 తేదీ నుండి ఆరుసెలలు వరకు శిక్షణ పొందుటకు యీ దిగువ నుదహరించిన అర్హతలుగల వ్యక్తులు, దృఢ పత్రములతో సహా దరఖాస్తులను 8-7-1961 తేదీలోగా పంపవలెను.

దరఖాస్తులన్నియు నిర్ణీత ఫారముపై వ్రాసి పంపుకోవలెను. 15 పయిసల పోస్టు బిళ్ళలను జతచేసి స్వంత అడ్రసు వ్రాసుకొనిన కవరును, సదరు ఫారమును కోరుచూ వ్రాసిన ఉత్తరముతో జతచేసి పంపినయెడల ప్రిన్సిపాలు, ఫిషరీసు ట్రెయినింగు ఇన్‌స్టిట్యూట్, జగన్నాథపురం, కాకినాడ వారు దరఖాస్తు ఫారములను ఉచితంగా పంపెదరు. లేదా యీ క్రింద వివరించబడిన ఫారములో దరఖాస్తు పంపించవలయును.

ఇంటర్వ్యూ కాకినాడలో జరుగును. ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులు రానుపోను ఖర్చులు వారే భరించుకోవలెను. ఇంటర్వ్యూ అయిన వెంటనే శిక్షణకొరకు ఎన్నుకోబడిన విద్యార్థుల పేర్లు ప్రకటించబడును. వారు శిక్షణకై ట్రైనింగు ఇన్‌స్టిట్యూట్‌లో చేరుటకు సిద్ధముగా నుండవలెను.

అర్హతలు :
1. విద్య : తెలుగు వ్రాయగలిగి, చదువగలిగి యుండవలెను.
2. అనుభవము : సముద్రపు చేపలు పట్టడంటయందు కనీసము ఆరుమాసముల పంపత్సరములు అనుభవం కలిగివుండవలెను. ఈ విషయము దృఢపరచుటకై వారి గ్రామాధికారినుండిగాని ఫిషరీస్ అధికారి-కనీసము అసిస్టెంటు ఇన్‌స్పెక్టరు నుండిగాని సర్టిఫికేటు వుండవలయును.
3. వయస్సు : 18-30 [illegible] మధ్య నుండవలయును. ఈ విషయమును ఋజువు చేయుటకు గ్రామాధికారి సర్టిఫికేటుగాని, విద్యాసంస్థ సర్టిఫికేటుగాని పొందవలెను.
4. ఆరోగ్యము : మంచి ఆరోగ్యవంతులయి వుండవలెను. ఈ విషయమును ఋజువుచేయుటకు రిజిష్టర్డు డాక్టరు సర్టిఫికేటు అవసరము.

ఈ శిక్షణ కాలములో ఒక్కొక్క అభ్యర్థికి నెల 1-కి గా 50/-లు స్టయిఫండు యివ్వబడును. శిక్షణకాలములో జరుగు ఏవిధమైన ప్రమాదములకు ప్రభుత్వమువారు బాధ్యులు కారు.

ఈశిక్షణానంతరము సముద్రపు చేపల వేటనే వృత్తిగా అవలంబించెదమని, అవసరమైనపుడు ప్రభుత్వము వారిచే నడుపబడుచున్న యంత్రపు నావలపై ఉద్యోగము చేయుదుమని ప్రతి అభ్యర్థి లిఖిత పూర్వకమైన ఒక పత్రమును వ్రాసి యివ్వవలయును.

అభ్యర్థులు తమ దరఖాస్తులను ప్రిన్సిపాలు, ఫిషరీస్ ట్రెయినింగు ఇన్‌స్టిట్యూట్, జగన్నాథపురం, కాకినాడు, వారికి రిజిస్టర్డ్ పోస్టుద్వారా పంపుకోవలయును.

ప్రిన్సిపాల్,
ఫిషరీసు ట్రైనింగు ఇన్‌స్టిట్యూట్,
కాకినాడ.

ఫిషరీసు ట్రెయినింగు ఇన్‌స్టిట్యూట్‌లో ప్రవేశించుటకు దరఖాస్తు ఫారములు

1. అభ్యర్థి పేరు
2. తండ్రి పేరు
3. తండ్రి లేనిచో సంరక్షకుని పేరు
4. జన్మస్థలము, గ్రామము } తాలూకా, జిల్లా
5. స్థిర నివాసమునకే విలాసము అడ్రసు
6. వయస్సు-గ్రామాధికారి లేక స్కూలు సర్టిఫికేటు జతపరచవలెను.
7. తండ్రి లేక సంరక్షకుని వృత్తి
8. విద్యార్థులు—చదివిన స్కూలు పేరు, స్కూలు సర్టిఫికేటు జతపరచవలెను.
9. సముద్రపు చేట అనుభవము, ఏ రకము నావలతో, ఏ రకమయిన వలలు, గాలములతోనో వ్రాయవలయును. ఎన్ని సం॥ లు చేటాడి వారో వ్రాయవలెను. ఈ విషయములో గ్రామాధికారినుండి గాని ఫిషరీ డిపార్టుమెంటువారిఉద్యోగి నుండిగాని కనీసము ఫిషరీసు అసిస్టెంటు ఇన్‌స్పెక్టరు సర్టిఫికేటు జతపర్చవలయును.
10. ఆరోగ్యము : డాక్టరు వద్ద నుండి పొందిన సర్టిఫికేటుశిక్షణకు ఎన్నుకోబడునపుడు చూపవలెను.
11. మాతృభాష.

అభ్యర్థి సంతకము

క్రీడారంగం

ఇంగ్లండ్, ఆస్ట్రేలియాల్ మొదటి టెస్టు డ్రా

డెక్స్‌టర్, సుబ్బారావులచే సెంచరీలు

బర్మింగ్‌హామ్, జూన్ 14 : ఆస్ట్రేలియాతో జరుగుతున్న మొదటి టెస్టు పోటీలో నిన్న అద్భుతంగా 180 ఇన్నింగ్స్ చేసి టెడ్ డెక్స్‌టర్, 112 చక్కని పరుగులతో యింకో శత మానం సాధించి సుబ్బారావు, ఇంగ్లండును ఓటమినుంచి తప్పించారు.

ఇంగ్లండు 80 పరుగులు అధిక్యం సంపాదించి, 6 రెండవ ఇన్నింగ్స్ వికెట్లు యింకా చెక్కు చెదరకుండా అట్లాగే ఉండటం మూలంగా యీ మ్యాచి డ్రా అయింది. తుది స్కోరు: ఇంగ్లండు 195 వాలుగు వికెట్లకు 401 ఆస్ట్రేలియా తొమ్మిది వికెట్లు డిక్లేర్ చేయగా 516.

ఇంగ్లండు నిన్న తిరిగి ఆట ప్రారంభించినప్పుడు ఇన్నింగ్స్ పోటమి తప్పించుకోటానికి యింకో 215 పరుగులు కావలసి వచ్చినవి. అయితే ఆ క్రికెటరాతి కురికినవర్షం మూలంగా "టీ" సాఫీ అయింది. ఈ సాల భ్యాన్ని బ్యాట్స్‌మెన్ చక్కగా వినియోగించుకున్నారు.

మొదట సుబ్బారావు, డెక్స్‌టర్ లు, రెండవ వికెట్‌లో 109 పరుగులు సాధించారు. ఆ తరువాత డెక్స్‌టర్, కెన్ బారింగ్‌టన్‌తో కలిసి యింకో 161 సంపాదించారు. బారింగ్‌టన్ అవుటు కాకుండా 48 పరుగులు చేశారు.

సుబ్బారావు వాలుగు గంటల సేపు బ్యాటుచేసి 14 బౌండరీలు కొట్టి వ తరువాత లంచికి కొంచెముందు అవుటైనారు. డెక్స్‌టర్, మ్యూచి ఆరంభం నుంచి ఆట ఆఖరయ్యేముందు తొమ్మిది నిముషాలవరకు బ్యాటు చేశారు. ఆయన యీ 180 ఇన్నింగ్స్ సాధించటానికి 5 గంటల 45 నిముషాలు పట్టింది. ఇందులో 31 బౌండరీలు.

ఇంగ్లండు ఆస్ట్రేలియా మధ్య మొదటి టెస్టులో ఆఖరు అయిదవ రోజున స్కోరు :

ఇంగ్లండ్ — మొదటి ఇన్నింగ్స్ : 195.

ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్ : 516 (తొమ్మిది డిక్లేర్ చేయగా).

ఇంగ్లండ్ రెండవ ఇన్నింగ్స్: జి. పెల్లార్ 28; ఆర్. సుబ్బారావు 112; [illegible] యస్. సి. కూపర్ 14; కె. యస్. బారింగ్‌టన్ (నాటవుట్) 48; యమ్. జె.కె. స్మిత్ (నాటవుట్) 1; ఎఫ్ స్ట్రాలు (యల్ బి 18). మొత్తం (నాలుగు వికెట్లకు) 401.

ఆట. సమాప్తం వికెట్లు నష్టమైన దశలు 1-98; 2-202; 3-239; 4-400 బాలింగ్ వివరాలు, డేవిడ్‌సన్ 31-10 30-0; బామిసన్ 28-6-82-2; సింప్సన్ 64-12-87-1; మాక్ 41-13-87-1; బినాడ్ 20-4-67-0.

కెంట్ టెన్నిస్ పోటీలో ఆలీ, ముఖర్జీల గెలుపు

కెంట్ (బెకన్‌హామ్), జూన్ 13 : నేడిక్కడ ప్రారంభమైన కెంట్ లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో భారత డేవిస్‌కప్ ఆటగాడు అఖ్తార్ ఆలీ, రష్యన్ ఛాంపియన్ లెజాన్‌సను 6-1; 6-2 గేములతో ఓడించాడు.

ఇంకో తొలివరుస పోటీలో జమ్‌దీప్ ముఖర్జీ, అధికార ఆస్ట్రేలియన్ బృందానికి చెందిన కె. ఫ్లెచర్ పై 7-5; 3-6; 6-4 గేములతో విజయం సంపాదించారు.

ఫైనల్లో ఎమ్. ఇ. జి. రెడ్ ట్రయాంగిల్ హాకీ టూర్నమెంట్

బెంగుళూర్, జూన్ 13: ఇక్కడ జరుగుతున్న రెడ్ ట్రయాంగిల్ హాకీ టూర్నమెంటులో మద్రాస్ ఇంజనీరింగ్ గ్రూప్ 'బి' జట్టు, ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్ (కప్పు విజేతలు) జట్టును 1-0 గోలుతో ఓడించి ఫైనల్లో ప్రవేశించింది.

పంచాయతీ కొట్లాటలు : దేహారోగ్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

శ్రీకాకుళం, జూలై 18: "మన రాష్ట్రంలో 70% వరకు ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయితీలే. కొన్ని పంచాయితీ ఎన్నికలలో కొట్లాటలు జరుగుతున్నట్లు పత్రికలలో వార్తలు పడుతున్నాయి. కాని అవి పత్రికలలో ఉన్నంత తీవ్రంగాలేవు. కొట్లాటలు జరిగినంతలో వచ్చే ప్రమాదం ఏమీలేదు. స్వల్పంగా గాయాలు తగులుతాయి. వీటివల్ల గ్రామంలోని చెడు రక్తం పోయి, ఆరోగ్యం ఏర్పడుతుంది" అని నిన్న సాయంకాలం ఇక్కడజరిగిన శ్రీకాకుళంజిల్లా పంచాయితీ అధ్యక్షులు సమావేశంలో మాటలాడుతూ రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి అన్నారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7.
ఆంగ్లంలో వార్తలు : ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9]

శుక్రవారం, జూన్ 16:

హైదరాబాదు (ఎ)
(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-40 భక్తి రంజని: దేవీస్తుతి 7-15 వ యొలిన్ 7-40 గాంధీ కథ 8-15 హిం. వా. 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1 స్త్రీలకు 1-30 ఆశాలతా కులకర్ణి: ఖయాల్ భీమ్‌పలాస్ 2 వాద్యసంగీత 2-10 ఉ. వా. 2-20 బి వలె.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 నాటిక 7-15 గాంధీ కథ 7-30 కర్ణాటక సంగీత కచేరి 9-15 ఉ. వా. 9-30 మరీచిక 9-45 ఆశాలతా కులకర్ణి: భిజన్ 10 వజీద్ హుస్సేన్‌ఖాన్: తిల్లా 10-15 ఆశాలతా కులకర్ణి: ఖయాల్ మియా మల్హార్ 10-30 వాతావరణ సూచన

కలకత్తాలో సంస్కృత సాహిత్య సమ్మేళనం

జూలై 2, 3 తేదీల్లో ఏర్పాటు

కలకత్తా, జూన్ 14: అఖిలభారత సంస్కృత సాహిత్య సమ్మేళనం 26 వ వార్షిక సమావేశం కలకత్తాలో జూలై 2, 3 తేదీలలో జరుగుతుంది. దేశీయాంగ వ్యవహారాల ఉపమంత్రి, శ్రీ బి. ఎన్. దాతార్ సమావేశానికి అధ్యక్షుడు వహిస్తారని, కార్యనిర్వాహకులు నేడిక్కడ విలేకరి చేశారు.

సమావేశానికి రాష్ట్రపతి, డా. రాజేంద్రప్రసాద్ ప్రారంభోత్సవం జరుపుతారు.

శ్రీ ఎస్. పి. జైన్ ఛైర్మన్‌గాను, శ్రీయుతులు, బి. ఎస్. శర్మ, పట్టాభిరాంశాస్త్రి సంయుక్త కార్యదర్శులుగానూ ఒక ఆహ్వాన సమితి ఏర్పాటయ్యింది.



6-వ తేదీన అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు నీలం సంజీవరెడ్డి బందరు వచ్చిన సందర్భంలో బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగింది; ఇరువైపుల ప్రజలు అఖండ స్వాగతం ఇస్తూన్న దృశ్యం.

10 నెలలుగా కమలాపురం ఆసుపత్రి శోచనీయస్థితి

జీతాలు రాక సిబ్బంది చిక్కులు: మందులు లేక ప్రజల అవస్థ

కమలాపురం, జూన్ 12: స్థానిక లోకల్‌ఫండు ఆసుపత్రిని గత సంవత్సరం ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. అయినప్పటికి పది మాసాలుగా సిబ్బందికి జీతాలులేవు. అందువల్ల వారు జీవనం జరగడం కష్టమై, నెలవులమీద వెళ్ళిపోతున్నారు. ఉన్నవారు బాధపడుతున్నారు. ప్రజలకు వైద్య వసతి కరువుగా వుంది. మందుల సరఫరా కూడా సరిగా లేదు. పై ఉద్యోగులు ఏమీ పట్టించుకొనడం లేదని కూడా తెలుస్తున్నది.

నాగర్ హవేలీ, దాద్రా భారత్‌లో విలీనం కోరుతూ తీర్మానం

న్యూఢిల్లీ, జూన్ 18: నాగర్ హవేలీ, దాద్రా వారిష్ పంచాయితీ ఆ రెండింటినీ పశ్చిమ భారతి యూనియన్‌లో విలీనం చేయవలసిందిగా పంపిన తీర్మానం నేడిక్కడకువచ్చి చేరింది.

ఈ తీర్మానాన్ని పరిశీలించవలసి వుంటుందని, ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకోనున్నదో ప్రస్తుతం చెప్పే అవకాశంలేదని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని అధికారి ఒకరు తెల్పారు.

ఒరిస్సాలో కుంభవర్షం

5 నదుల్లో వరదలు: బస్సుసర్వీసులు బంద్

కటక్, జూన్ 12: గత మూడు రోజులలో భారీవర్షాలు కురిసినందున ఒరిస్సాలో మహానదితోసహా 5 పెద్ద నదులలో వరదలు వచ్చాయని ఇక్కడికి తాజావార్త లందాయి.

మహానది ఎగువ ప్రాంతంలో (రైపూర్) 229 మిల్లీమీటర్ల వర్షం పడింది. 72 గంటల్లో వరదనీళ్లు నది దిగువప్రాంతానికి వస్తాయని అధికారులు భావించారు.

హీరాకుడి ఆనకట్ట అధికారులు నేటిఉదయం డామ్ తూములు తెరిచారు. ఇలా ఒకలక్ష క్యూసెక్కుల నీటిని వదలివేస్తే మహానది నీటిమట్టము పెరగదని అధికారులు తలచారు.

బ్రహ్మణి-వైతరణి నదుల నీటిమట్టము కటక్, బలాసోర్ లకు దగ్గర వచ్చే 24 గంటల్లో పెరుగుతుందని అధికారులు భావించారు. ఉత్తర బలాసోర్ జిల్లాలోని సువర్ణరేఖనది ఈ వరకే పుప్పొంగిందని తెలియవచ్చింది.

బలాసోర్, బోలంగిర్, బార్గడేల మధ్య, దాంతనది వరదల ఫలితంగా బస్సుల రాకపోకలు బంద్ అయాయి

ఎవియన్ శాంతి సంప్రతింపులు

ముందుకు సాగనందుకు ఫ్రెంచి అండ్ శన

పారిస్, జూన్ 12: ఫ్రాన్సు అధ్యక్షుడు శ్రీ డిగాల్ అల్జీరియన్ వ్యవహారాల శాఖమంత్రి, ఫ్రెంచి ప్రతినిధివర్గం నాయకుడు అయిన శ్రీ లూయిస్ జోక్సోతో నేటిరాత్రి 45 నిముషాలసేపు సంప్రతించారు.

సంప్రతింపుల వివరాలను వెల్లడించలేదు. అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వ ప్రతినిధులకు ఫ్రెంచి ప్రతినిధివర్గానికి మధ్య ఎవియన్‌లో మూడువారాలుగా జరుగుతున్న శాంతి సంప్రతింపులు తిరిగి లేపు ప్రారంభమవాల్సివుంది. ఎవియన్ సంప్రతింపులు ముందుకు సాగనందుకు ఫ్రెంచి అధికారులు ఎక్కువ ఆందోళనను అభివ్యక్తం చేశారు.

మే 30 వ తేదీన ఎవియన్ సంప్రతింపులు ప్రారంభమైనప్పటినుండి అల్జీరియాలో దౌర్జన్యకాండ చెప్పు పెరిగిపోయింది.

లేపు ప్రారంభించే జాలవారం సంప్రతింపులు ముందుకు సాగేట్లు కనపడటంలేదని ఫ్రెంచి వార్తాసంస్థ నేడు పేర్కొన్నది.

ట్యునీషియా మాలి అధ్యక్షుల ప్రకటన

సహారా ఆఫ్రికా భూభాగంలో అంతర్భాగము. సహారాపై ఫ్రాన్సుకు సార్వభౌమాధికారంలేదనిట్యూనీషియా అధ్యక్షుడు హబీబ్ బోర్గీబా, మాలి అధ్యక్షుడుశ్రీ మోడిబోకీటా నేడిక్కడ చెప్పారు. మాలి అధ్యక్షుడు ట్యునీషియాలో పర్యటిస్తున్నారు.

ఫ్రాన్సు, అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వాలమధ్య సంప్రతింపులు ప్రారంభమైనందుకు ఉభయదేశాల అధ్యక్షులు సంతృప్తిని వెల్లడించారు. అల్జీరియా ప్రజల స్వాతంత్ర్య వాంఛలకు అనుగుణంగా ఈసంప్రతింపులుశీఘ్రంగా ముగుస్తవని ఆశిస్తూ అధ్యక్షులు ఘటిష్ఠంగా ప్రకటించారు.

ఒకవారం అరబ్ రిపబ్లిక్‌లో అధికారిత్యా పర్యటించేందుకు మాలీ అధ్యక్షుడు శ్రీ కీటా నేటిమధ్యాహ్నం కైరోకు వెళ్లారు.

తటస్థదేశాల అధినాయక సభ

యుగస్లావియాలో సెప్టెంబర్ 1 న మొదలు

కైరో, జూన్ 18: తటస్థదేశాల అధినాయక సమావేశానికి ముందుగా యిక్కడి జరుగుతున్న ప్రాథమిక సమావేశం నేటి ఉదయం ముగిసింది.

యుగస్లావియాలో సెప్టెంబర్ 1 న అధినాయక సమావేశంను ప్రారంభించాలని సమావేశంలో పాల్గొంటున్న 22 దేశాలు అంగీకరించాయి.

ఈ విషయమును ప్రకటనగా రూపొందించే విషయమై నేటి ఉదయం 8 గంటలవేపు జరిగిన ప్రాథమిక సమావేశం తీవ్రంగా చర్చించింది.

రాజ్యసభ సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 18: రాజ్యసభ ఆగస్టు 14 నుండి సెప్టెంబర్ 8 వ తేదీ వరకు సమావేశం కానున్నది. మొత్తం 18 సార్లు సమావేశం అవుతుంది. అందులో రెండు ప్రయివేటు సభ్యుల తీర్మానాలకు, మరొకటి ప్రయివేటు సభ్యుల బిల్లులకు వినియోగింపబడతాయి.

భారతసరిహద్దులరక్షణ

ప్రాక్‌పశ్చిమరంగాల్లో యితోధిక శ్రద్ధ అవసరమని సైనికసంఘం సూచన

న్యూఢిల్లీ, జూన్ 13: భారత సరిహద్దు రక్షణపై కొత్తఢిల్లీలో జరిగిన సైనిక సమీక్షను, రాజకీయ అంచనాలను పరిశీలిస్తే, హిమాలయ రంగంలోకంటె, పశ్చిమ తూర్పుప్రాంతాల విషయంలో యితోధిక శ్రద్ధాసక్తులు చూపాలన్నభావం బలపడ్డది.

జనరల్ యల్. పి. సేన్, ఎయిర్ వైస్‌మార్షల్ అర్జున్ సింగ్‌లతో ఏర్పాటైన సరిహద్దు రక్షణసంఘం పరిస్థితిని గూర్చిత్తా సర్వేచేసి ప్రభుత్వానికి తమ నివేదికను సమర్పించింది.

ఇదే విధమైన ఒకసంఘం, 1950 లో గూడా సరిహద్దురక్షణను సమీక్షించి ఉంది. ఉత్తర దిశనగల పర్వత ప్రాంతంలో రోడ్లు వేయటం, సైనికరంగంలో అవసరాన్నిబట్టి ఎప్పటికప్పుడు సైనికబలాన్ని ఉరికించేందుకు తగు పదుపాయాలు ఏర్పాటుచేయటం యీ నివేదికలో ప్రధానాంశంగాఉంది.

రు 12 కోట్ల వ్యయంతో ప్రారంభించిన మూడేళ్ల కార్యక్రమం ఒకటి త్వర త్వరగా సాగిపోతున్నది. వచ్చే సంవత్సరం ఆఖరుకు యీ కార్యక్రమం పూర్తి కావలసిఉంది. 2600 మైళ్ల నిడివిన వ్యాపించిఉన్న ఉత్తర సరిహద్దును అంగుళం అంగుళం కాపాడాలంటే అది సాధ్యం కానిపని. సరిహద్దుపొడుగునా సైన్యాలను కాపలాపెట్టి, సంవత్సరం అంతా వాటికి సంబంధించిన లెఖ్ఖలు వ్రాస్తూ కూర్చోవటంవల్ల వృధాగా పోలెడంత డబ్బు ఖర్చు అవుతుంది. ఇక రాజకీయదృష్టితో చూస్తే, చైనావైపు నుంచి పెద్ద పెటున వత్తిడి ఏదైనా వచ్చినప్పుడు విధిగా అది ప్రపంచ పోరాటానికి దారి తీస్తుందని యిక్కడ భావిస్తున్నారు. ఆగ్నేయ సీయాదేశాల్లో పలుకుబడి, ప్రతిష్ఠలకోసం పోటీలుపడిగటం అసంభవం కానప్పటికీ, యింకా కొంత భూభాగాన్ని చైనవశం చేసుకోవటానికి చైనీయులు తీవ్ర ఘర్షణలకు దిగరన్నభావం బాగా బలంగాఉంది. ఈ సరిహద్దులో పటిష్ఠ దళాలు లేనందువల్ల ముందుకు చొచ్చుకొని రావటానికి చైనీయులను ప్రోత్సహించినట్లు అవుతుందని గత అనుభవాన్నిబట్టి మనకు తెలిసివచ్చింది. సరిహద్దులోని అగ్రభాగాల్లో స్థావరాలను ఏర్పాటు చేయటంవల్ల చైనీయుల రాకపోకలను నిరోధించటానికి సైనిక సమీకరణ ఏదైనా జరుగుతున్నట్లయితే తెలియబరచటానికి వీలుంటుంది.

శ్రీ కృష్ణమీనన్ యిటీవల పార్లమెంటులో సూచించిన విధంగా అన్ని దిశలకు సులభంగా రాకపోకలు సాగించేందుకు అనువైన కేంద్రాల్లో సైన్యాలను నిలిపిఉంచటం మంచి వ్యూహరచన అనిపించుకుంటుంది. ఒకవేళ పెద్ద పోరాటం ఏదైనా చెలరేగేటట్లయితే అప్పుడు భారతదేశం తన యుద్ధరంగాన్ని స్వయంగా నిర్ణయించుకోవలసి ఉంటుంది.

పాకిస్తాన్ ప్రాంతంలో అనిశ్చితస్థితి

ఇక పాకిస్తాన్ ఈ ప్రాంతంమీద, ప్రధానమంత్రి శ్రీ నెహ్రూలో సహా భారతి అగ్రనాయకులు అందరూ అక్కడి పరిస్థితి ఎప్పుడూ అనిశ్చితంగానే ఉంటున్నట్లు భావిస్తున్నారు.

హిమాలయ వ్యవహారాలకు ప్రత్యేకమంత్రి:లోహియా సూచన

హైద్రాబాద్, జూన్ 1: ఉత్తర సరిహద్దులో భారత రక్షణను పటిష్ఠం చేయటంకోసం హిమాలయ వ్యవహారాలకు కేంద్ర మంత్రిత్వశాఖలో ఒక ప్రత్యేక శాఖను వ్యవస్థీకరించాలని సోషలిస్టు నాయకుడు డా॥ రామ్‌మనోహర్ లోహియా నేడిక్కడ నొక్కి చెప్పారు.

హిమాలయాల్లోని బదరీనాథ్ యింకా అటుపట్ల ప్రాంతాల్లో మూడు వారాల పర్యటనను ముగించుకొని ఆయన యిప్పుడే యిక్కడికి తిరిగి వచ్చారు. చైనీయులు గనుక తలుచుకుంటే హిమాలయాలను యాత్రత్తారో జన్నరలో కబళించి వేయగలిగినంత బలహీనంగా సరిహద్దు రక్షణ వ్యవస్థీకరింపబడి ఉన్నదని విలేకరులతో మాట్లాడుతూ డా॥ లోహియా తెలియజేశారు.

కార్మిక సంస్థనుంచి దక్షిణాఫ్రికా వెలి

జినీవా సమావేశంలో మనా ప్రతిపాదన

జెనీవా, జూన్ 12: దక్షిణాఫ్రికాను అంతర్జాతీయ కార్మికసంస్థనుంచి బలవంతంగా వెళ్లగొట్టాలని నేడు ఘనా 97 రాజ్యాల 54 వ అంతర్జాతీయ కార్మిక మహాసభలో విజ్ఞప్తిచేసింది.

శ్రీ ఎస్. కె. ఆంథోనీ (ఘనా) మాట్లాడుతూ దక్షిణాఫ్రికాలో ఆఫ్రికన్ కార్మికోద్యమాన్ని అణచివేశారని, వర్ణవివక్షవల్ల ఎన్నో సమస్యలు కలుగుతున్నాయని చెప్పారు.

ఆంధ్ర కమ్యూనిస్టు పార్టీ క్రొత్తకార్యవర్గం ఏర్పాటు

కార్యదర్శిగా శ్రీ నీలం రాజశేఖరరెడ్డి

(స్వకీయ విలేఖరి)

రాజమండ్రి, జూన్ 18: ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శిగా శ్రీ నీలం రాజశేఖరరెడ్డి ఎన్నికైనారు. "విశాలాంధ్ర" పత్రిక ప్రధాన సంపాదకుడుగా శ్రీ మోటూరి హనుమంతరావును ఎన్నుకున్నారు. ప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ తొమ్మిదవ మహాసభలో ఈ ఎన్నికలు జరిగాయి. 101 మంది సభ్యులతో జనరల్ కౌన్సిల్‌ను, 25 మందితో కార్యనిర్వాహక వర్గాన్ని కూడా ఎన్నుకున్నారు.

కార్యనిర్వాహక వర్గంలో శ్రీయుతులు పుచ్చలపల్లి సుందరయ్య, చండ్ర రాజేశ్వరరావు, మోటూరి హనుమంతరావు, తరిమెల నాగిరెడ్డి, మాకినేని బసవపున్నయ్య, ఎన్. ప్రసాదరావు, బద్దం ఎల్లారెడ్డి, కడియాల గోపాలరావు, బి. వి. కృష్ణారావు, తమ్మారెడ్డి సత్యనారాయణ, నీలం రాజశేఖరరెడ్డి, పంకు అప్పారావు, కొక్కిలగడ్డి గోపాలరావు, అంజనేయశాస్త్రి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, ఎన్. గిరిప్రసాద్, షుక్రుల్లా మొహిద్దీన్, కె. ఎల్. నరసింహం, రాజబహదూర్ గౌర్, గుంటూరి బాపనయ్య, జి. రాధాకృష్ణమూర్తి, ఎం. వి. భద్రం, గుజ్జల ఎల్లమందారెడ్డి, ఎల్. గంగాధరరావు, సి. హెచ్. పుల్లారెడ్డిగారు వున్నారు. సచివాలయ సభ్యులుగా శ్రీయుతులు నీలం రాజశేఖరరెడ్డి (కార్యదర్శి రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ), మాకినేని బసవపున్నయ్య, పుచ్చలపల్లి సుందరయ్య, చండ్ర రాజేశ్వరరావు, తరిమెల నాగిరెడ్డి, కడియాల గోపాలరావు, బద్దం ఎల్లారెడ్డి, బి. వి. కృష్ణారావు గార్లు ఎన్నికైనారు.

శ్రీ రాజశేఖరరెడ్డి (కార్యదర్శి) పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ తీర్మానాల పూర్తిపాఠమును విజయవాడనుంచి విడుదల చేస్తామన్నారు.

భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయఘోష్, నిన్న రాత్రి మున్సిపల్ స్టేడియంమైదానంలో తూర్పు గోదావరిజిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ పెదపాటి వెంకటరావు అధ్యక్షతన జరిగిన, 20000 మంది హాజరైన, బహిరంగసభలో, ప్రసంగిస్తూ- కాంగ్రెసు ఎంతగా పోషలిజం సామ్యవాద వ్యవస్థ అంటున్నా జాతీయ ఆదాయంలో నూటికి 55 వంతులు నూటికి 20 మందివద్దకు మాత్రమే చేరుతున్నదనీ, పెట్టుబడిదార్లు దేశీయమైన అమెరికాలో గూడ ఇలాలేదనీ దేశంలో నిస్పృహనొందుగలవారి పెత్తనం తాండవం చేస్తున్నాయనీ, విమర్శించారు. కాంగ్రెసు మతిసంస్థలతో సంబంధం పెట్టుకోదని అధ్యక్షులు పదే పదే చెప్పినా- నిన్న నాగపెన్న జిల్లాలో ముస్లింసంస్థ నాయకుడు మహమ్మదుతోయాను కేరళ శాసన సభాధ్యక్షులుగా ఎన్నుకున్నారనీ, ఆంధ్రాంధ్రం నుంచి 50000 మంది బెంగాలీవారిని తరిమివేశారనీ, జబ్బుపూరులో వేలకొలది ముస్లిముల జాతి మార్పుట జరిగిందనీ, కాంగ్రెసు ప్రభుత్వము ఆదర్శము లెంతమంచివి ప్రకటించినా ఆచరణలో పటిష్ఠతి లోపిస్తున్నదని విమర్శించారు.

ఒరిస్సా ఎన్నికలలో పోలింగుఅయిన వోట్ల శాతంమీద సేచాల తప్పకమందివోటు చేసినట్లు కన్పిస్తున్నది. ఎలాగో కాంగ్రెసే అధికారానికిరావాలి-అధికారాన్ని ఎల్లాగో నిలబెట్టుకోవాలి అనేదేకన్పిస్తున్నదని పర్యవేక్షించారు.

నాల్గువేల పిలువగల రాగితీగె చౌర్యం

-రైల్వే పహరావారి పరీకు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైద్రాబాద్, జూన్ 18: రైల్వే ఆస్తిపాస్తులను కాపాడుతాడని ఆశించే రైల్వే గస్తీకదళం తాలూకు ఒకపహరా మనిషి రైల్వే ప్రాపర్టీనుంచి రాగితీగను దొంగిలించటంలో తోడ్పడ్డ ఉదంతం నేడిక్కడ తెలియవచ్చింది. నగర క్రైంబ్రాంచి పోలీసులు ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేయటంతో యీ సంగతి బయటపడ్డది.

చిలకలగూడా రైలుపంతెన సమీపంలోఉన్న ఎలెక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ ప్రాపర్టీనుంచి సామాను కాజేయటానికి ముగ్గురు వ్యక్తులు కుట్రపన్నారు. ఈ ముగ్గురు: రైల్వే రక్షకదళం తాలూకు కాశీం (ఇతనిని అనుమానిస్తున్నారు.) పరమయ్య అనే యింకో వ్యక్తి యీ పహరా మనిషి లక్ష్మీనారాయణ. ఈ రాగితీగెఉన్న జాజికాయ పెట్టెను ఎదొంగసైనా యట్టే ఆకర్షిస్తాయి. ఇక పహరావాణ్ణి తమవైపు తిప్పుకోవటంతో యీ పని సులభతరమైంది. ఈ విధంగా వారీ పెట్టెలను ఘరానాగా రిక్షాలలో ఎక్కించి తీసుకొని పోయారు. మొత్తం మీద గు 85 వందలలో పుగల సరుకుపోయింది.

ఇన్‌స్పెక్టర్ చందన్ సింగ్ ఏవో కొన్ని ఆధారాల సహాయంతో ఆరాతీసి యీ ముగ్గురు అనుమానితులను అరెస్టు చేశారు. వెయ్యి రూపాయిల విలువగల యీ రాగితీగెకూడ స్వాధీనం చేసుకున్నారు. అసిస్టెంట్ పోలీసు కమీషనర్ శ్రీ ఆర్. ఎ. సుబ్బారావు ఆజమాయిషీలో దర్యాప్తు జరుగుతున్నది.

లక్డికాపూల్ పోలీసులపైఫిర్యాదు

మళ్ళీ దర్యాప్తు జరిపించాలని సిటీ మేజస్ట్రేటు ఉత్తర్వు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైద్రాబాద్, జూన్ 18: లడీకాపూల్ ప్రాంతానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ అబ్దుల్ హఫీజ్, మరో యిద్దరు పోలీసు కానిస్టేబుల్స్‌పై సైనల్ అలీదన్ అనేవ్యక్తి దాఖలుచేసిన ఒక ఫిర్యాదును మళ్ళీ దర్యాప్తు జరుపవలసినదిగా ప్రధాన సిటీ మేజస్ట్రేటు శ్రీ వి. భాస్కరరాజు నిన్న ఉత్తర్వు చేశారు. ఐ.పి.సి 504 (అవమానం), 323 స్వల్పంగా గాయపరచటం), 342 (అక్రమంగా నిర్బంధించటం) సెక్షన్లకింద యీ ఫిర్యాదును దాఖలు చేయటం జరిగింది.

లడీకాపూల్ పోలీసుల నిర్లక్ష్యం పరిశీలించిన మీదట మూడవ సిటీ మేజస్ట్రేటు యీ అభియోగాన్ని త్రోసిపుచ్చారు.

ఫిర్యాది దాఖలు చేసిన రివిజనును అనుమతిస్తూ లడీకాపూల్ పోలీసులపై వచ్చిన ఆరోపణలను అదే లడీకాపూల్ పోలీసులే దర్యాప్తు జరిపారని పేర్కొన్నారు. కాబట్టి యీ ఫిర్యాదును మళ్ళీ కొత్తగా దర్యాప్తు జరిపించి చట్టం ప్రకారం యీ అభియోగాన్ని పరిష్కరించాలని ఆయన ఆదేశించారు.

ఫలక్‌నుమా భవనంలో దొంగతనం

రు 5 వేలు విలువగల రాగి, సీసపు తీగెలు మాయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైద్రాబాద్, జూన్ 18: ఫలక్‌నుమా భవనంపైఅంతస్తునుంచి సుమారు అయిదు వేల రూపాయల విలువగల రాగి సీసపు తీగెలను దొంగలుమాయం చేసుకొని పోయారు.

ఈ రకమైన దొంగతనాలలో యీ మధ్యకాలంలో అరితేరినవారుగా కనిపిస్తుంది. వీరు భవనం పైఅంతస్తుకు ఎక్కి యీ తీగెలను కోసేశారు. కోట్లు వేయటానికి ఫోనుకు ఉపయోగించే యీ తీగెలను తీసుకట్టులు కట్టి ఆ ప్రక్కనే ఉన్న ఒకమారు మూల ప్రదేశంలోకి విసిరివేశారు. తరువాత సమయంచూచి ఆ తీగెలను నగరంలోకి తీసుకొని వెళ్లారు.

ఈ దొంగతనం సంగతి జూన్ 11 న తెలుసుకున్న మీదట పోలీసు అధికారులు దర్యాప్తుచేయటం జరిగింది. డిప్యూటీ పోలీస్ కమీషనర్ శ్రీ ఆర్. వి. మూర్తిస్వామి, అసిస్టెంట్ కమీషనర్ శ్రీ ఆర్. వి. సుబ్బారావు దర్యాప్తు జరుపుతున్నారు. ఈ తీగెల దొంగతనం యిటీవలే కొంతకాలంగా జరుగుతున్నట్లు భావిస్తున్నారు.

సెప్టెంబర్‌లో జపాన్‌కు బ్రిటిష్ ప్రధాని రాక

టోక్యో, జూన్ 18: బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ సెప్టెంబర్ 20, 27 తేదీల మధ్య జపాన్ సందర్శిస్తారని భావిస్తున్నామని జపాన్ విదేశ మంత్రిత్వశాఖ అధికారి ఒకరు తెల్పారు.

రైలు ప్రమాదాల్లో ఒకేరోజు నల్గురిమృతి

వరంగల్ సెక్షన్‌లో నంఘటనలు

కలకత్తా, జూన్ 18: తూర్పురైల్వేలోని విల్లావా కోనగర్ (వరంగల్ సెక్షన్) మధ్య నిన్న అజాగ్రత్తవల్ల ప్రమాదాలుపోలయి, నలుగురుదుర్మరణం పొందారు.

మొదటి వ్యక్తి నిన్న ఉదయం ఎలక్ట్రిక్ రైలులో ఫుట్ బోర్డుపై ప్రయాణిస్తూ పట్టాల ప్రక్కనుండే ఎలక్ట్రిక్ స్తంభం తగిలి చనిపోయాడు. అదేపాయంత్రం, 18 ఏళ్ళ స్కూలు పిల్లవాడు నడుస్తున్న ఎలక్ట్రిక్ రైలు ముందు దూకి ఆత్మహత్య చేసుకొన్నాడు. మూడవవ్యక్తి రైలు పట్టాలు దాటుతూండగా రైలుక్రింద పడి చనిపోయాడు. కాలుగల వ్యక్తి కూడా అదేవిధంగా దుర్మరణం పాలయ్యాడు.

లడీకాపూల్ పోలీసులపై ఫిర్యాదు

సిటీ మేజస్ట్రేటు ఉత్తర్వు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైద్రాబాద్, జూన్ 18: లడీకాపూల్ ప్రాంతానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ అబ్దుల్ హఫీజ్, మరో యిద్దరు పోలీసు కానిస్టేబుల్స్‌పై సైనల్ అలీదన్ అనేవ్యక్తి దాఖలుచేసిన ఒక ఫిర్యాదును మళ్ళీ దర్యాప్తు జరుపవలసినదిగా ప్రధాన సిటీ మేజస్ట్రేటు శ్రీ వి. భాస్కరరాజు నిన్న ఉత్తర్వు చేశారు. ఐ.పి.సి 504 (అవమానం), 323 స్వల్పంగా గాయపరచటం), 342 (అక్రమంగా నిర్బంధించటం) సెక్షన్లకింద యీ ఫిర్యాదును దాఖలు చేయటం జరిగింది.

లడీకాపూల్ పోలీసుల నిర్లక్ష్యం పరిశీలించిన మీదట మూడవ సిటీ మేజస్ట్రేటు యీ అభియోగాన్ని త్రోసిపుచ్చారు.

ఫిర్యాది దాఖలు చేసిన రివిజనును అనుమతిస్తూ లడీకాపూల్ పోలీసులపై వచ్చిన ఆరోపణలను అదే లడీకాపూల్ పోలీసులే దర్యాప్తు జరిపారని పేర్కొన్నారు. కాబట్టి యీ ఫిర్యాదును మళ్ళీ కొత్తగా దర్యాప్తు జరిపించి చట్టం ప్రకారం యీ అభియోగాన్ని పరిష్కరించాలని ఆయన ఆదేశించారు.

ఘనాకు సోవియట్ యూనియన్ సహాయం

అక్రా: జూన్ 12: నేడిక్కడ సంతకాలైన సాంకేతిక సహాయ ఒడంబడికప్రకారం, సోవియట్ యూనియన్ ఘనాకు సాంకేతిక సహాయంతోపాటు, యంత్రసామగ్రి రేడియో కరపత్రాలు సరఫరా చేస్తుంది.

పాత్రుడుగారి 'బాలసంజీవిని' (Regd)

పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును

డా. పిళ్లా వాపయ్య పాత్రుడు & బ్రదర్సు

19, దక్షిణ మాడావీధి, మైలాపూరు, మద్రాసు-4. Phone: 71354

బ్రాంచీ: 7, పారంగపాణి కోవిల తూర్పువీధి, కుంభకోణం.

అన్ని మందుల షాపులలోను దొరుకును.

దక్షిణ రైల్వే

న్యూఢిల్లీ మరియు మద్రాస్ సెంట్రల్ స్టేషన్ మధ్య వేసవి సెలవులలో ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ స్పెషల్ రైలుబండ్లు నడుపుట.

1961 ఏప్రిల్, మే నెలలోను, జూన్ నెల మొదటి రెండువారములలోను కొన్నిసర్దించిన తేదీలలో పై ప్రత్యేకరైళ్లు నడుచుటనుసరించి యిదివరకే ప్రకటింపబడినది. ఈ ప్రత్యేక రైళ్లు 1961 జూన్ నెల ఆఖరి రెండు వారములలో కూడప్రయాణము చేయును. ఇవి 1961 జూన్ నెలలో రెండవపక్షములో క్రింద కనబరచిన తేదులలో హౌరా సుండియు మరియు మద్రాసు సెంట్రల్ సుండియు ప్రయాణం చేయును.

న్యూఢిల్లీ నుండి: తేదీలు 18, 25
మద్రాసు సెంట్రల్ నుండి: తేదీలు 22, 29

2. ఈ రైళ్ళు యిదివరకే తెలిపిన వేళలప్రకారముప్రయాణం చేయును.

దక్షిణరైల్వేలోని యీ క్రింది స్టేషనులలో ఆగును:

గూడూరు, నెల్లూరు, విట్టగుంట, ఒంగోలు, తెనాలి, విజయవాడ.

3. పై ప్రత్యేక స్పెషల్ రైళ్ళ కన్నింటికి డైనింగుకారు వసతులుంగలవు.

4. ఇతర వివరములు యేదైన కావలసినయెడల, డివిజనల్ సూపరింటెండెంట్సు, విజయవాడ, మద్రాసువారి ఆఫీసులనుండియు, రైలుమార్గము పొడుగునా గల స్టేషన్‌లలోని స్టేషన్‌మాస్టర్ల నడిగియు తెలిసికొనవచ్చును.

మద్రాసు-3. 7-6-61.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు.



అందమైన దుస్తులలో మీహుందాతనము

శామ్‌సన్ ఉడుపులు

కొలతలకు తగినట్లు కుట్టబడి...శరీరమునకు తగినట్లు, సుఖమిచ్చేట్లు తయారైన యీ కొత్తాలు మీకు తోడ పొందని సంతృప్తి నివ్వగలవు.

ఇండియా అంతటా అధికారం గల డీలర్లు, ఏజెంట్లు గలరు.

ది బెంగుళూర్ డ్రెస్ మాన్యుఫాక్చరింగ్ కం॥ బెంగుళూరు - 2

మిక్కిలి శ్రేష్ఠమైన వెంటనే తయారయ్యే కాఫీ

Stanes అరవై చంచాలు = అరవై కప్పులు

అచ్చమైన వెంటనే తయారగు కాఫీ

ప్రతి చోట లభించును

జి. యువైకెడ్ కాఫీ వర్కర్సు కంపెనీ లిమిటెడ్, కోయంబత్తూరు.

G. S. 1.

గంటల పంచాంగం

శ్రీ ప్లవనామ సం॥ నిజజ్యేష్ఠ శు॥ విదియ
1961 సం॥ జూన్ 15 గురువారం
గు॥ విదియ ప. 1-41; పునర్వసు
పూర్తి; వర్జ్యం సా. 5-48 ల 7-29 కు.
శు॥ తదియ జూన్ 16 శుక్రవారం
శు॥ తదియ ప. 5-49; పునర్వసు
ఉ. 7-1; వర్జ్యం సా. 4-00ల 5-48కు.

ఆంధ్రపత్రిక

ఒకులేయవి యొసరించిన
నకరవర యుక్తియును తన మనంబున కగు
పొరుటంబు పని సేయుటకిని
పరాయణము పరమధర్మపథముం తెల్లన్.
(మహాభారతము)

శ్రీ ప్లవనామ సం॥ నిజజ్యేష్ఠ శు॥ విదియ
గురువారం

ఉన్నితన్ సంఘం

గ్రామోద్యోగుల సమస్యలను గురించి పరిశీలించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల మూడవ తేదీన రివిన్యూ బోర్డు ప్రథమ సభ్యుడు శ్రీ ఉన్నితన్ అధ్యక్షుడుగా ఒక సంఘాన్ని నియమించింది. ఇందులో శ్రీ ఉన్నితన్ గాక రివిన్యూబోర్డు సభ్యుడు శ్రీ రాంలాల్‌ను, ఆర్థికశాఖ డిప్యూటీ కార్యదర్శి శ్రీ సి. ఎల్. కాంతారావును సభ్యులుగా నియమించింది. కాని గ్రామోద్యోగుల ప్రతినిధిని గాని, అఖిలకి ఒక్క శాసన సభ్యుణ్ణిగాని, లేక, మరో విషయజ్ఞుడైన అనధికారినిగాని ఈ సంఘంలో నియమించక పోవడం విచార్యం అవుతున్నది. అధికారులు, అధికారికమైన దృష్టితో తప్ప మరొకవిధంగా సమస్యలను పరిశీలించరు. అందువల్ల ఏదో ఒకవిధంగా అనధికారులకు కూడా ఈ సంఘంలో స్థానం కల్పించివుంటే బాగుండేది.

అంతేగాక, ఈ సంఘం పరిశీలన చేయగల అంశాలు కూడా దోషభూయిష్ఠంగా వున్నాయి. (1) గ్రామోద్యోగుల జీతాలను గురించి (2) వారి ఉద్యోగపరిస్థితులను గురించి మాత్రమే ఉన్నితన్ సంఘం పరిశీలించాలని ప్రభుత్వ నిర్ణయం చెబుతున్నది. ఇతర ప్రభుత్వోద్యోగుల సమస్యలతో పాటే ఈ వ్యవహారాన్ని కూడా పూర్వమే ప్రభుత్వం పరిశీలన చేయించివున్నట్లయితే, ఈ రెండు విషయాల పరిశీలనకు సంఘాన్ని వేరే చేయవలసిన అవసరం కల్గేదికాదు. కాని ఇప్పుడు ఈ సంఘాన్ని వెయ్యవలసిన అవసరం ఎందుకు కల్గింది? ప్రభుత్వం కూడా గ్రామోద్యోగులు, ఇతర ప్రభుత్వోద్యోగులు ఒక్కరకం వారుకారని భావించింది. ఇతర ప్రభుత్వోద్యోగులకు ఆదినుంచి వంశపారంపర్యపు హక్కు లేదు. గ్రామోద్యోగులకే ఆ హక్కు వున్నది. కనీసం, సుప్రీంకోర్టు తీర్పు అంతవరకు అయినా వున్నది. అందువల్లనే గ్రామోద్యోగులు ఇటువంటి సంఘాన్ని ప్రభుత్వం వేస్తానని అన్నప్పుడు ఈ వంశ పారంపర్యపు హక్కు-సంగతి కూడా పరిశీలింపచేయాలనికోరారు.

జూన్ 8 న ప్రభుత్వం వెలువరించిన నిర్ణయంలో ఈ అంశం లేదు. పైగా అధికార ప్రతినిధి ఒకరు ఈ అంశాన్ని, అనగా వంశపారంపర్యపుహక్కును, ఉన్నితన్ సంఘం విచారణ చేయదని స్పష్టం చేశారు. కాని గ్రామోద్యోగుల ప్రతినిధులతో మాట్లాడి వారిని ఉద్యమం నుండి విముఖులను చేసినప్పుడు ప్రభుత్వం వారికి ఈ అంశాన్ని గురించి కూడా పరిశీలన చేయించగలనని హామీ ఇచ్చింది. ఇప్పుడు ఆ హామీకి వ్యతిరేకంగా వ్యవహరించింది. ఇది ఈ రకం సమస్యలను పరిష్కారం చేయ్యడానికి అనువైన మార్గం కాదు.

అందువల్లనే గ్రామోద్యోగుల సంఘం కార్యవర్గం గుంటూరులో ఈ నెల 7 న సమావేశమై ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని తీసుకువచ్చింది. ఉన్నితన్ సంఘంచేత వంశపారంపర్యపు హక్కును కూడా పరిశీలన చేయించవలసిందిగా అర్థించింది. ఇంతవరకు గ్రామోద్యోగులు పని ఎంత పెరిగినా, పాతకాలపు జీతాలతోనే పని చేస్తున్నారంటే అందుకు ఈ హక్కు వారికి వుండి వుండటమే నని గుర్తించవలసివుంది. పైగా ఈ హక్కును ఇప్పుడు తొలగించడంవల్ల, ప్రభుత్వం సాధించగల్గింది ఏమీలేదు. పాత ఆచారాలు, పద్ధతులు అన్నీ చెడ్డవికావు. కొన్ని చెడ్డవి కొన్ని మంచివి వుంటాయి. పైగా సుప్రీంకోర్టు తీర్పు ఇస్తే, ఆ తీర్పును గురించి రాజ్యాంగాన్ని సవరించడం కూడా మనకు గ్రాత్త ఏమీకాదు. ప్రభుత్వం ఈ పద్ధతిలో ఆలోచించి గ్రామోద్యోగుల సమస్యలను సరియైనమార్గంలో పరిష్కారం చెయ్యడమే ఉచితమని తోస్తున్నది.

యాత్రికులపట్ల అధికార్ల వైఖరి

ఆంధ్రలో సైకిల్ యాత్రికుడు ఖన్నా అనుభవాలు

['ఆంధ్రపత్రిక' విజయవాడ విలేఖరి]

"ఆంధ్రలో యాత్రీకులపట్ల అధికారులకు అంతిగా లక్ష్యం లేదు. ఇందువల్ల యాత్రీకులు ఎన్నో బాధలు పడవలసి వస్తోంది. ప్రజలలో చాలవరకు ఇతరులయెడ సానుభూతి, ఆదరణ కనిపించాయి. కాని అధికారులలో మానవతాగుణం అంతగా లోపించడానికి కారణం ఏమిటో అర్థంకావడం లేదు" అని సైకిల్ పై ప్రపంచ పర్యటన తలపెట్టి యాత్రచేస్తున్న శ్రీసుబీజ్ నారాయణ్ ఖన్నా తెలిపారు.

శ్రీ ఖన్నా వయస్సు 24 సంవత్సరాలు; ఢిల్లీ నివాసి. కాన్పూరు నుండి. గత మార్చి 17 వ తేదీన యాత్ర ప్రారంభించాడు.

కార్యక్రమాన్ని గురించిన ప్రశ్నలకు యిలా సమాధానం చెప్పాడు. "ఇప్పటికి నేను ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్, బెంగాల్, ఒరిస్సా రాష్ట్రాలలో పర్యటించాను; ఇప్పుడు ఆంధ్రకు చేరాను. ఇక్కడినుండి మద్రాసు, కేరళ మొదలైన రాష్ట్రాలు దాటుతాను. వచ్చే ఆగస్టు నెలాఖరుకు భారతదేశ పర్యటన పూర్తి చేయాలని సంకల్పం. తరువాత పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్ మొదలైన దేశాలకు వెళుతాను."

ఇంతవరకు తన అనుభవాలనుగురించిన ప్రశ్నలకు జవాబు చెపుతూ వివిధ రాష్ట్రాలలో తా నెదుర్కొన్న బాధాకర సంగతులను వివరించాడు.

"యాత్రీకులు తరు పర్యటనలో పోలీసు స్టేషనులకు వెళ్లి రిపోర్టులు ఇవ్వడం మామూలు. పోలీసు శాఖవారు యాత్రీకులకు సౌకర్యాలు కలగచేస్తూ ఉంటారు. కాని యీ విధిని ఉద్యోగులు సరిగా నిర్వర్తించడం లేదన్న విషయం నా అనుభవపూర్వకంగా తెలిసింది. కొన్నిప్రాంతాలలో సౌకర్యాల మాట ఎలా ఉన్నా గౌరవమైనా చూపలేదు. విశాఖపట్టణం లో ఒక పార్లమెంటు సభ్యుని సలహాపై ఒకజిల్లా ఉద్యోగిని చూసేందుకు ఆయనయింటికి రాత్రి 8 గంటలకు వెళ్ళాను. కాని ఆయన నాతో మాట్లాడడానికైనా అంగీకరించకుండా మరునాడు ఆఫీసుకు కర్రుని కబురంపారు. ఆసమయంలో నాపద్దన యాపైనా అయినా లేదు; ఎంతో ఆకలిగాఉంది. అయితే ఇలాటి వారి అందరికీ తిండిపెట్టే బాధ్యతి ఆయన మన్నదని చేసనుకొని కనీసం పొరుగు రాష్ట్రపు వాడినన్న దృష్టితోనయినా ఆయన ఆలోచించలేదుకదా అనుకున్నాను.

"అయితే ఇతర రాష్ట్రాలలో కొన్ని ప్రాంతాలలోని ఉద్యోగులు కూడ యిందుకు తీసిపోలేదు. బీహార్ లో ఒకచోట వంటలేనను రైలుపై దాటవలసి వచ్చింది. సామాన్యంగా ఇలాంటి చోట్ల 'లిఫ్ట్' ఇస్తారు. లేదా రుసుము తీసికొంటారు. కాని రుసుం రు. 2-50 న. పైలకు మారుగా రు. 4-50 యిమ్మని గార్డు అడిగాడు. అందుకు నేను అంగీకరించకుండా మరో రైలులో వెళ్లాను.

"కలకత్తా పట్టణంలో పైకం ఆంధ్రలో మాదిరిగానే పోలీసుల సహకారం లేదు. కలకత్తాలో యీ విషయమై ఒక పెద్దఉద్యోగి తోక్యంకావలసి వచ్చింది. రాజమండ్రిలో పోలీసుశాఖ సానుభూతి యేమీ చూపలేదు. పోలీసే అని అక్కడి ఒక కాంగ్రెస్ నాయకుని వద్దకువెళ్ళి విషయం తెలిపి, ఏదయినా సహాయం చేయమని కోరాను. అప్పటికి మధ్యాహ్నం 12 కొట్టింది. కాని ఆయన సాయంకాలం 6½ గంటలకు తన ఛాట్టరీవద్దకు రమ్మని అప్పుడొక రూపాయి ఇవ్వబోయాడు. పైగా అక్కరలేకపోతే ఆ రూపాయి కూడ వదలివేయ మన్నాడు. అప్పుడునుంచి ఆకలిగా ఉండడంవల్ల ఆడబ్బు తీసికోవలసి వచ్చింది. కాని అదే ప్రదేశంలో అక్కడి దినపత్రికా సంపాదకుడు ఒకరు ఎంతో ఆదరణచూపి రు. 52 లు ప్రోత్సహించి యిచ్చారు.

విజయవాడపట్టణం బాగుంది; పౌరులుకూడ ఆదరణచూపారు. అయితే ఆంధ్రప్రజలలో బాగా కలిసి మెలిసిపోయే అవకాశం చిక్కలేదు. ఇందుకు కారణం నాకు తెలుగురాకపోవడమే. అటుమాట్లాడా ప్రజలలో చాలమందికి హిందీగాని, ఇంగ్లీషుగాని రాదు. ఇందువల్ల కొన్ని ఎక్కువ ఇబ్బందులు పడవలసి వచ్చింది."

మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల ప్రజలలో యాత్రీకులపట్ల గౌరవమర్యాదలు, సానుభూతి తనకు అధికంగా గోచరించినట్లు మరో ప్రశ్నకు సమాధానం ఇచ్చాడు.

పెద్ద పెద్దపట్టణాలలో మరీ బాధ పడవలసి వచ్చిందంటూ, కలకత్తాలో ఫరాబాజారుకు త్రోవఅడిగితే చెప్పేవారే కరువయ్యారు. సవరాగరకత వల్ల విరుచుకుపడుతూ చెప్పుకునే మరోవరలలో తోటిమానవునిపట్ల యీమాత్రమైనా ఆదరణ చూపకపోవడం విచారించవలసిన సంగతి అన్నాడు.

ఇన్ని బాధలుపడుతూ ఈ పర్యటన ఎందుకు కొనసాగించవలిచావని అడిగితే ప్రపంచపర్యటన సైకిల్ పై చేయలేనా అనీ, ఏ ఇబ్బందీలేకుండా ప్రయాణం సాగుందన్న ధీమాతో తాను బయలుదేరలేదనీ అన్నాడు. అయితే అకరకాల వ్యక్తులను కలసికొనడం సరదాగానే ఉన్నదనీకూడ చెప్పాడు. మధ్యప్రదేశ్ ఉత్తరప్రదేశ్ లలోను, ఇతరరాష్ట్రాలలో బహుశొద్ది ప్రదేశాలలో తప్ప ప్రజలు తమ యాత్రావిశేషాన్ని గురించి రుతూహలం కనబరచలేదని మరో ప్రశ్నకు సమాధానం ఇచ్చాడు.

శ్రీ ఖన్నా ఈపర్యటనసందర్భంగా ఈ నెల 8-వ తేదీన విజయవాడవచ్చి రెండురోజులున్నారు.

ఉత్తమప్రజాస్వామ్యానికి గ్రామరాజ్యక రాచబాట

శ్రీకాకుళంజిల్లా పంచాయతీ అధ్యక్షుల సభలో కాంగ్రెసు అధ్యక్షుని ఉద్బోధ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

శ్రీకాకుళం, జూన్ 12: కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి శ్రీకాకుళంజిల్లాపంచాయతీ అధ్యక్షుల సభలో ప్రసంగిస్తూ ప్రజాసేవకుల తర్వాతే పంచాయతీలు చక్కని శిక్షణాకేంద్రాలు కాగలవన్నారు. అధికార వికేంద్రీకరణ ఏర్పాట్లు రాజస్థాన్‌లో కంటె ఆంధ్రలో ఉత్తమంగా వున్నాయన్నారు.

పంచాయతీరాజ్యంవల్ల పంచాయతీలకు ప్రత్యేకస్థానం, ప్రతిపత్తి వచ్చిందని, దేశాభివృద్ధికృషిలో పంచాయతీలు మరింత మహత్తర పాత్రను నిర్వహించవలసి వుంటుందన్నారు.

గ్రామరాజ్యంలో కొన్నిలోపాలు వున్నప్పటికి ఆర్థిక స్వాతంత్ర్య సాధనకు అనువుగా ఉత్తమ ప్రభుత్వాన్ని నిజమైన ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పడానికి ఇదొక్కటే మార్గం కాగలదన్నారు.

ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఈ సమావేశానికి అధ్యక్షతవహిస్తూ "ఆరోగ్యం సెస్సు" విధించే బిల్లును 1962 శాసనసభ బడ్జెట్టు సమావేశాలలో ప్రభుత్వం ప్రతిపాదించగలదన్నారు.

మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ప్రసంగిస్తూ పంచాయతీ ఎన్నికలలో పార్టీ ప్రాతిపదికమీద పోటీలు చేసుకోరాదన్నారు. గ్రామాల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికిగాను పంచాయతీ అధ్యక్షులు కుటీర పరిశ్రమలను ప్రోత్సహించాలన్నారు.

ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఉపన్యసిస్తూ పంచాయతీసమితులు అతిగా ప్రభుత్వ సహాయంమీద ఆధారపడరాదని, స్థానికంగా అవసరమైన పనులను సమకూర్చుకోవలసి వుంటుందన్నారు. భూమి శిస్తులరాబడి సంతృప్తిని పంచాయతీలకు కేటాయించడం తనకు ఇష్టమేకాని, ఆ మొత్తం 12 కోట్లు కాగా, ప్రభుత్వం ప్రస్తుతం సమితులకు గ్రాంటుగా ఇస్తున్న మొత్తం 17 కోట్ల రూపాయలుగా వుందన్నారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి తన ప్రసంగంలో పంచాయతీ అధ్యక్షులు గ్రామాల అభివృద్ధికి ఆధునిక వసతు లన్నింటిని వినియోగించుకొని, ప్రజల అవసరాలు తీర్చడానికి ప్రయత్నించాలన్నారు. దేశం యావత్తు ఆంధ్రలో పంచాయతీ రాజ్యాభివృద్ధికి శ్రద్ధగా పరిశీలిస్తున్నదంటూ రాష్ట్రానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకువచ్చే విధంగా పంచాయతీ రాజ్యపాలన చేయాలని సమితి అధ్యక్షులకు విజ్ఞప్తిచేశారు.

జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ కె. పున్నయ్య స్వాగతం చెబుతూ సహకారవ్యవస్థ ప్రవేశపెట్టడానికి ఈ జిల్లా అనువైనదని, తమ అభివృద్ధికి అనువుగా ఎలాంటి బాధ్యతను స్వీకరించడానికైనా స్థానికులు సిద్ధంగా వున్నారని చెప్పారు.

సంజీవరెడ్డి పర్యటన సఫలం

అల్లూరి, బ్రహ్మానందరెడ్డి వ్యాఖ్యానాలు

['ఆంధ్రపత్రిక' ప్రతినిధి]

రాజమండ్రి, జూన్ 14: కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి రాష్ట్రంలో పర్యటించిన ఫలితాలను గురించి మీ అభిప్రాయ మేమని మంత్రులు శ్రీ అల్లూరి, శ్రీ బ్రహ్మానందరెడ్డి గార్లను ప్రశ్నించగా, వారుతమపూర్తిసంతృప్తిని ప్రకటించారు.

శ్రీ అల్లూరి మాట్లాడుతూ వాతావరణంలో అనుకూలమైన మార్పువచ్చిందని, పెక్కుమంది ఈ పర్యటను హర్షిస్తున్నారన్నారు. వివాదాలు తనకంతో విచారాన్ని కలిగిస్తున్నవని, అడుగున కార్యకర్తలనుంచి పైవరకు సమైక్యతను సాధించాలని అంటూ అది సాధ్యపడగలదనే ఆశాభావాన్ని ప్రకటించారు.

ఇప్పుడు ఏర్పడిన అనుకూల వాతావరణాన్ని వినియోగించు కోవాలని, హృదయపూర్వకంగా ముందుకు వచ్చి కృషి చేయాలని కాంగ్రెసువాదులకు విజ్ఞప్తిచేశారు.

మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డివ్యాఖ్యానిస్తూ పర్యటన బ్రహ్మాండంగా జయప్రదమైన దన్నారు. ఇప్పటికి, పర్యటన ప్రారంభానికి ముందున్న వాతావరణానికి వ్యత్యాసమేమిటన్న ప్రశ్నకు ఆర్థికమంత్రి సమాధానం చెబుతూ సర్వవిధాలా సమగ్రమైన మార్పు కలదని అన్నారు.

కెన్యాలో పోర్చుగల్ ప్రతినిధి

నైరోబీ, జూన్ 9: కెన్యాలోని పోర్చుగల్లు ప్రతినిధి కార్యకలాపాలగురించి దర్యాప్తు చేయించవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ కెన్యా శాసనసభ నిన్న ఏకగ్రీవంగా ఒక తీర్మానం చేసింది.

తాడేపల్లిగూడెం మార్కెట్‌లో అగ్నిప్రమాదం

37 పాకిలు దగ్ధం

తాడేపల్లిగూడెం, జూన్ 12: స్థానిక మార్కెట్‌లో నిన్న రాత్రి రెండవజామున అగ్నిప్రమాదం సంభవించి 37 పాకలుదగ్ధమైనాయి. పాకలలో నిల్వవున్న ఉల్లిపాయలు, అల్లం, అరటికాయలు, కొబ్బరికాయలు మొదలైన సరుకు కొద్దిగా పాడైనది. స్థానిక అగ్నిమాపకదళం తోపాటు భీమవరం అగ్నిమాపకదళం వచ్చి మంటలు ఆర్పివేసింది.

గతేడాది 2 వ తేదీన ఈ ప్రదేశంలో అగ్నిప్రమాదం సంభవించినది. అప్పుడు దగ్ధమైపోయిన పాకలే చాలవరకు యీ దఫాకూడా దగ్ధమైనవి. (స్వ. వి.)

తేజ్‌పూర్ వద్ద పోలీస్ కాల్పులు

ఒకని మృతి, 11 మందికి గాయాలు

తేజ్‌పూర్, జూన్ 18: ఇక్కడికి 88 మైళ్లలోని ఓరంగా తేయాకు ఎస్టేటులో పోలీసులు నేటిఉదయం తమపై దౌర్జన్యం జరిపిన పాయధారులపై కాల్పులు జరిపారు. ఒకరు మరణించారు. 11 మంది గాయపడ్డారు. వీరిలో తీవ్రంగా గాయపడిన యిద్దరిలో ఒకరిని తేజ్‌పూర్ సివిల్ ఆస్పత్రిలో చేర్చారని నే డిక్కడికి తెలియవచ్చింది.

దొంగనరకులపట్టుకోడానికి ఎస్టేజాఖా ఇన్‌స్పెక్టర్ పోలీసులతో నిన్న మాజ్ బట్ నుండి వెళ్లి తేయాకు ఎస్టేటులోని కార్మికుల ఇళ్లపై దాడిజరిపి 6 మంది కార్మికులను అరెస్టుచేశారు. ఆపైన కొంతమంది కార్మికులు పోలీసులపై దాడిచేసి దౌర్జన్యంగా అరెస్టయిన వారిని విడిపించారు. ఈ సందర్భంగా జరిగిన ఘర్షణలో యిద్దరు పోలీసులు గాయపడ్డారు.

ఈ సమాచారం తెలిసి మంగల్‌దోయి నుండి అదనపు పోలీసు సిబ్బంది వెళ్లి ముగ్గురు కార్మికులను అరెస్టుచేశారు. ఈ ముగ్గురు దొంగనరకు చేరవేసేవారి నాయకులట

నేటి ఉదయం పోలీసులు మరో 66 మందిని అరెసుచేసి తేయాకు తోటపనిచేసుకోకుండా తీసుకపోతూండగా, కర్రలు తీసుకొని వచ్చిన 500 మంది అరెస్టయినవారిని విడిపించేందుకు పోలీసులపై దౌర్జన్యానికి దిగారు. పోలీసులు హెచ్చరించినా లక్ష్యపెట్టక పోలీసులపై రాళ్లువిసరారు. అందు మీద ట పోలీసులు భాష్పవాయువు ప్రయోగించి గుంపును చెదరగొట్టడానికి లాఠీచార్జి జరిపారు. అయినా గుంపు మరీ దౌర్జన్యం జరిపి పోలీసులనుండి దొంగనరకులు గుంజుకోగా పోలీసులు కాల్పులు జరిపారు. ఫలితంగా ఒకడు మరణించారు. 11 మంది గాయపడ్డారు.

ఇప్పుడక్కడ పరిస్థితి నెమ్మదిపడిందని తెలుస్తున్నది. దారాంగ్ జిల్లామేజిస్ట్రేటు పోలీసు శాఖాధికారితో ఓరాంగ్ వెళ్లారు. ఈ సంఘటను విషయం విచారించవలసిందిగా అదనపు జిల్లామేజిస్ట్రేటును ఆదేశించారు.

యు. పి. బీహార్ సరిహద్దు తగాదాపై మధ్యవర్తిత్వం

నెహ్రూ సూచనకు బీహార్ ఆమోదం

పాట్నా, జూన్ 18: బీహార్-ఉత్తరప్రదేశ్ సరిహద్దు సమస్యను మధ్యవర్తిత్వ తీర్పుకువదలి వేయాలన్న శ్రీ నెహ్రూ సూచనను బీహారు మంత్రివరం నేడు ఆమోదించింది. ప్రధానికి ముఖ్యమంత్రి పంపనున్న లేఖ ముసాయిదాను అంగీకరించింది.

గంగా, ఘాఘ్రా, సదుల ప్రవాహాల మళ్లింపువల్ల ఏర్పడిన సరిహద్దు తగాదా యావత్తూ మధ్యవర్తిత్వానికి వదలాలని నిశ్చయించింది.

బీహారు కాంగ్రెసుమురాలు: నెహ్రూ ఆందోళన

బీహారు కాంగ్రెసులో మంత్రి పదవులు, వ్యతిరేకులు అంటూ ముఠాలు ఏర్పడినందుకు ప్రధాని శ్రీ నెహ్రూ తమ ఆందోళన వెలిబుచ్చుతూ ప్రదేశ్ కాంగ్రెసు సంఘాధ్యక్షునికి లేఖ వ్రాశారు.

ఒరిస్సా ఎన్నికలలో ఆంధ్రకాంగ్రెస్‌తోడ్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 13: శ్రీ విజయానంద పట్నాయక్ నేడొక తంతి పంపుతూ ఆంధ్ర కాంగ్రెసు ఒరిస్సా ఎన్నికలలో చేసిన సహాయానికి అభినందనలు తెలిపారు.

అస్సాంభాషా సమస్య

శాస్త్రి పథకానికి పి. ఎస్. పి. నిరాకరణ

గౌహతి, జూన్ 18: అస్సాంభాషా సమస్య పరిష్కారానికి రూపొందించబడిన శ్రీ శాస్త్రి పథకాన్ని ప్రజాసోషలిస్టుపార్టీ నిరాకరించింది. అధికార భాషను ఏ ప్రాంతంనుంచీకూడా తొలగించకుండా వుండేందుకు కచార్, కొండ ప్రాంతాల ప్రజలు ఇష్టపడి రాష్ట్ర సమైక్యతను కాపాడేందుకు అంగీకరిస్తే, భాష విషయంలో న్యాయమయిన నిర్ణయాలు చేసేందుకుగాను చర్చలు సాగించడానికి సమ్మతించగలమని తెలిపింది. శ్రీ శాస్త్రి పథకం వివిధ పార్టీలతో సంప్రతింపుల ఫలితంగా రూపొందిన తప్పందం కాదని తీర్మానించింది.

పార్టీ జాతీయ కార్యవర్గం రెండు రోజుల అత్యవసర సమావేశానంతరం చేసిన తీర్మానం వేయి పదాలతో వున్నది. ఉద్యమాన్ని నిలిపివేసి పార్టీ పై భారిని అర్థం చేసుకోవలసిందిగా కచార్ సంగ్రామ పరిషత్‌ను కోరింది. శాస్త్రి పథకం యథార్థ పరిస్థితులను గుర్తించని అవార్డువలె వున్నదని తీర్మానంలో పార్టీ విమర్శించింది. రాష్ట్రంలో శాంతిభద్రతలకు భంగం వాటిల్లజేసిన సంఘటనలపట్ల ఆందోళన వెల్లడించింది. భాషా చట్టాన్ని ప్రజాస్వామ్య పద్ధతిలో ఆమోదించి వున్నందున, అస్సామీ-బెంగాలీ భాషలకు చాలా సన్నిహిత సంబంధం వున్నందున, కచార్ ఉద్యమం అవాలంచితమని పేర్కొన్నది.

శ్రీ పంత్ పథకాన్ని దొడ్డిదోవన ప్రవేశపెట్టే మార్గాలను పార్టీ ఖండించింది.

కరీంగంజ్ న్యాయవాదసంఘం కూడా శాస్త్రి పథకాన్ని తిరస్కరించింది. అన్ని రాష్ట్రాలను బహుభాషా రాష్ట్రాలుగా ప్రకటించాలన్న శ్రీ వి. సి. రాయ్ సూచనను బలపరచింది.

పరిషత్ ప్రదర్శకులు 26 మంది నేడు అరెస్టయారు. చంకలలో పసిబిడ్డలుగల స్త్రీలతో సహా 4 వేల మంది గ్రామీణులు పూలగింపుగా వచ్చి నేడిక్కడ ప్రదర్శన జరిపారు.

సిల్చార్ - హైలకండిలలో ప్రభుత్వ కార్యాలయాలన్నీ నేడు మూసాలంగా పనిచేశాయి. కరీంగంజ్ జిల్లాలో వలంటరు సత్యాగ్రహులు నిరాహారదీక్ష సాగిస్తున్నారు.

తిరుపతి దేవస్థానం: ఎప్రిల్‌లో 5 లక్షలు రాబడి

తిరుపతి, జూన్ 10: తిరుపతిదేవస్థానం వారికి 1961 ఏప్రిల్ లో కేవలం ఆలయాలమీద వచ్చిన ఆదాయం అయిదు లక్షల రూపాయలకు పైగా వుంది. దేవస్థానం వారు జారీచేసిన కరపత్రం ప్రకారం మే నెలలో దేవస్థానం రవాణా సౌకర్యాలను వినియోగించుకున్న యాత్రీకుల సంఖ్య పెద్దలు 2,75,094, పిల్లలు 42,625. ఈ నెలలో నే దేవస్థానం సంస్థానంలో మకాంవున్న యాత్రీకుల సంఖ్య తిరుతిపలో 75,888, తిరుమలైలో 17,550.

లేఖలు

పాఠ్యగ్రంథాల సప్లయి ఏర్పాటులో లోపాలు

ఆర్యా, జాతీయము చేయబడినపాఠ్య పుస్తకములను సమితుల ద్వారా, జిల్లా పరిషత్‌ల ద్వారా విక్రయించునట్లే ప్రభుత్వపు ఏర్పాట్లలోగల కింది ఇబ్బందులను గమనింప కోరుచున్నాను. (1) జూన్ నెలలో పాఠశాలలు తెరవబడును. ఆ నెల అయినకుగాని పాఠశాలలలోని పిల్లల నికరపు సంఖ్య తేలదు. నికరపు సంఖ్య తేలనిదే వలసిన పుస్తకముల సంఖ్య తేలదు. అన్నియు తేలిన తరువాతి పుస్తకములకు ఆర్డరు యివ్వవలయును. అని వచ్చులోపల కనీసము జూలై దాటిపోవును. వాటిని అన్ని పాఠశాలలకు సమితులు, జిల్లాపరిషత్‌లు అందజేయు లోపల ఆగస్టు తప్పక దాటును. ఇట్టి ఆలస్యము ప్రజాశ్రేయస్కరమేనా? (2) పిల్లల సంఖ్య తేలకముందే అందాజుపై తెప్పించినపాతికో, అరో తిక్కుపడినను, అల్లరి పిల్లలు చింపుకొన్నను, పారగొట్టుకొన్నను, బజారులలో దొరకనంగున, అటి పిల్లలకు మరల తెప్పించి పెట్టవరకు గల ఆలస్యము ఏమారు మూలలనుండు పిల్లల విషయమైతే, వారికి అసలే పుస్తకములు లభించకపోవడము తప్పక సంభవించును. (3) జాతీయ విస్తరణ ప్రణాళికలనుసరించు సిబ్బందికి పుస్తకముల క్రయ, విక్రయ, కార్యక్రమమును, దానికి సంబంధించిన వుత్తర ప్రత్యుత్తర వ్యవహారములను, లెక్కల పనులను అప్పగించినవారి ప్రధాన కార్యకలాపములు కుంటుపడకుండునా? (4) పోనిపో ఏ ఒక్క ప్రత్యేకోద్యోగిని దానికొరకై నియమించిన వాణ్యపుస్తకముల క్రయ, విక్రయములలో వచ్చు అడితి (కమిషన్), ఆ ఉద్యోగి జీతి బత్తెములకే సరిపోవు నేమో! పై పద్ధతులు ప్రజానుకూలముగా లేకపోవుటయే గాక సమితులకు, పరిషత్‌లకునిరుపయోగము.

అందుచేత ఎవరుపడితేవారు మునుపటిలాగ డబ్బుకట్టి తెప్పించి విక్రయించుటకు అనుమతిస్తే వారి అర్హతపైన ప్రభుత్వము విశ్రాంతిలకు యిచ్చు అడితిలో 2% బిగపట్టి పానింగ్ డిపార్టుమెంటువారి కిచ్చినవారు ప్రతి సమితికీ, పరిషత్‌కు దామాషా ప్రకారము పంచిపెట్టునట్లు చూచిన అందరి వర్తకులవద్ద, పల్లెలలోకూడ పుస్తకములు సర్వకాలే, సర్వావస్థలయందు దొరుకుటయే గాక మితులకు అనుకొన్న ద్రవ్యారసకూడ వుండును. గాన ప్రభుత్వము పునఃపరిశీలించి, ఒక ప్రకటనను వెంటనే జారీ చేయ ప్రార్థించుచున్నాను.

పాతకొత్తచెరువు: రాజశేఖరరెడ్డి,

* * *

"ఉద్యోగాలకు పూర్వానుభవాలు"

ఆర్యా, పైపేటు రంగాలకు సంబంధించినంతవరకే గాక, ప్రభుత్వ రంగంలోని వివిధ శాఖలలో ఉద్యోగాలిచ్చే విషయంలోకూడ ప్రభుత్వం భరభాస్తుదారులను, పూర్వానుభవాన్ని ప్రశ్నించటమో, కాంక్షించటమో, జరుగుతోంది: ప్రభుత్వోద్యోగాల ప్రతి ప్రకటనలోనూ అభ్యర్థి కలిగియుండాల్సిన "కనీస పక్ష పూర్వానుభవాన్ని" ఉదహరించటం వల్ల, చాలమంది విద్యావంతులైన నిరుద్యోగులు, పట్ట భద్రులు నిరుత్సాహంతో, నిస్పృహతో కృంగిపోతున్నారు: కళాశాలల్లో పి. యు. సి; లేదా డిగ్రీకోర్సులు ముగించుకొని తొలుదొల్త ఉద్యోగాలకుప్రయత్నించే విద్యార్థులకు, ప్రభుత్వం ప్రకటించే ఆయాశాఖల్లో పూర్వానుభవం ఎలా ఉంటుంది? పోనీ చదువుముగించగానే, పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే పరీక్షలకు కూచోవాలంటే కమిషన్ ప్రకటనలు వెలువడే వరకు ఎదురు చూడాలి. వెలువడ్డాక, దరఖాస్తు ఫారాలు (గెజెటెడ్ ఆఫీసర్ సంతకాలు సాధించి) పంపుకోవాలి. మీ.ఐ లిఖితపరీక్షలు వ్రాసి తదనంతరం మౌఖిక పరీక్షలో నెగ్గాలి. ఆ తరువాత అభ్యర్థులు తెచ్చుకొన్న మార్కులను బట్టి వారికొచ్చే ఉద్యోగాలకోసం ఎదురు చూడాలి. ఇంతా జరిగేసరికి మీ రెండు మూడు సంవత్సరాలలో జరుగుటం, ఈ కాలంలో ఆర్థికంగా, సైతికంగా ఆ అభ్యర్థులు సకుటుంబంగా నానాబాధలకు గురికావటం జరుగుతోంది.

కనుక ఉద్యోగాలకు అభ్యర్థులను తీసుకు నే విషయంలో ప్రభుత్వం తన ప్రకటనల్లో అభ్యర్థుల పూర్వానుభవాన్ని కాంక్షించకుండా వారికి ఉద్యోగాలనిచ్చే, ప్రొబేషన్ పీరియడ్‌ను (ట్రైపెండ్ ఇస్తూ) ఏర్పాటుచేసి, తీర్థిగు నిచ్చి వారికి జీవనోపాధులు కల్పించాలి. పైపేటురంగాలు కూడా ఈవిధముగాన్ని సరిస్తే జీవం చాలవరకు బాగుపడుతుంది.

నరసాపేట్ లక్ష్మీనారాయణ, (గుంటికల్లు)

* * *

తెలంగాణాలో హిందీ ఉపాధ్యాయులు

ఆర్యా, తెలంగాణా ఉన్నత పాఠశాలలలో 1960 విద్యా సంవత్సరము 1960 61 లో 1 వ గ్రేడు హిందీ ఉపాధ్యాయుల నియుక్తి విద్యాశాఖద్వారా చేయనేలేదు. దీనిఫలితం విపరీతముగా పరిణమించినది. అనేక హైస్కూళ్ళలో యోగ్యులైన హిందీ ఉపాధ్యాయులు లేక 6 మాసములు వారు హిందీ తీరియాదులలో విద్యార్థులను వదిలి పెట్టడము చివరకు యోగ్యతలేని ఉపాధ్యాయులను హిందీ బోధించుమని నిర్బంధించవలెను, పూర్తి యోగ్యతలే

టి. ఎస్. ఎల్. సి. పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, జూన్ 13: 1961 ఏప్రిల్ లో జరిగిన టి. ఎస్. ఎల్. సి (బేసిక్ అండ్ వాన్ - బేసిక్ 2 ఏళ్ల కోర్సు) పరీక్షలలో పూర్తిగా నెగ్గిన అభ్యర్థుల నెంబర్లు ఈ క్రింద ఇవ్వబడుతున్నవి.

సెకిండరీగ్రేడు (రెగ్యులర్)

1 4 7 9 టు 11 13 14 16 18 20 21 23 24 25 27 29 టు 31 34 35 37 టు 40 42 టు 49 51 టు 54 56 58 టు 61 63 64 66 67 69టు73 76 78టు80 82టు 84 86 88 89 93 టు 97 99 100 06 10 టు 14 16 టు 18 20 టు 25 27 29 30 33 టు 37 40 టు 45 47 టు 49 52 టు 66 68 టు 95 97 98 200 02 టు 04 07 09 11 టు 14 16 17 19 23 25 28 32 టు 34 40 44టు48 51 53 56టు 61 63 టు 66 68 69 71 టు 74 77 78 84 87 93 94 97 300 టు 07 09 12 15 టు 26 27 టు 29 34 35 37 టు 41 43 45 టు 48 50 52 54 టు 57 59 61 64 65 67 టు 71 74 78 82 టు 85 86 89 90 93 94 96 97 99 400 06 07 10 13 19 22 టు 24 26 టు 30 33 34 36 37 39 42 44 46 టు 51 52 53 56 టు 65 67 69 టు 76 78 టు 86 88 89 91 93 94 96 టు 99 504 10 17 టు 35 37 టు 44 46 టు 48 50 టు 52 55 టు 58 60 62 టు 73 75 టు 84 86 88 టు 91 93 94 600 2 5 టు 9 17 18 20 32 34 35 40 43 46 51 53 58 66 67 69 ఎ 71 80 టు 86 88 టు 92 94 టు 715 18 టు 20 23 25 27 30 టు 32 36 టు 38 39 44 49 50 52 54 టు 59 61 టు 63 65 67 68 70 టు 72 74 టు 78 81 83 85 87 88 90 91 93 టు 96 98 800 టు 802 8 6 8 9 10 12 13 15 17 19 టు 23 25 టు 30 32 టు 34 36 టు 40 43 44 47 టు 65 67 టు 92 97 905 8 టు 10 13 15 16 17 20 టు 26 29 31 34 టు 36 40టు42 45 49టు 54 56టు 78 81 టు 89 91 95 97 98 1000 టు 4 6టు8-11 టు 13 16టు18 21 23 27 టు 29 34 36 టు 39 41 42 45 టు 47 50 51 56 58 టు 64 69 టు 71 73 74 76 టు 78 80 81 83 84 88 93 టు 1127 30 టు 33 35 36 39 టు 42 48 ఎ 51 54 55 58 59 61 63 టు 69 71 74 టు 77 79 80 93 95 98 టు 1201 08 05 06 10 12 15 17 19 21 22 28 32 టు 42 47 టు 52 54 55 57 1258.

ఎలిమెంటరీగ్రేడ్-పురుషులు

1261 63 64 67 టు 90 1307 14 21 24 31 33 ఎ 35 40 43 46 49 టు 51 53-58 టు 60 62 టు 65 68 70 74 83 84 87 88 92-94 98 1401 29 39 41 43 46 55 69 టు 73 75 89 96 1505 06 08 22 1428.

ఎలిమెంటరీగ్రేడ్-స్త్రీలు

1550 62 టు 84 86 టు 88 40 టు 43 45 టు 51 58 టు 70 74 76 81 85 89 టు 93 95 టు 1620 23 24 32 34 35 38 39 46 టు 50 52 టు 58 60 61 64 టు 69 72 టు 85 87 టు 89 91 95 టు 1709 11 టు 15 17 18 22 టు 33 35 46 49 51 53 58 61 64 టు 74 76 టు 80 85 టు 87 91 93 95 1804 టు 12 15 16 18 19 22 28 టు 31 33 టు 35 39 41 టు 43 46 టు 50 53 54 56 58 59 61 టు 63 66 69 76 89 90 96 98 టు 1901 4 టు 14 16 18 21 టు 24 26 28 29 31 32 36 38 40 47 51 60 63 69 72 77 ఎ 80 81 85 టు 95 99 2000 2 4 6 7 9 టు 11 15 20 21 25 32 34 38 39 41 టు 43 47 టు 49 52 టు 54 56 61 63 64 67 68 75 77 82 85 91 92 96 టు 98 2100 టు 8 11 18 టు 23 25 27 28 30 31 36 38 2199.

సీనియర్ బేసిక్ గ్రేడ్ (1958 స్కీమ్ వెయిటేజ్‌తో)

2141 43 44 46 టు 48 50 టు 71 73 టు 77 79 టు 86 88 టు 90 92 93 96 టు 97 2201 టు 07 09 టు 14 17 19 20 22 24 25 29 టు 39 41 టు 90 92 94 95 97 టు 2303 05 టు 13 14 13 టు 43 46 47 49 50 54 60 టు 94 96 టు 98 2400 03 టు 07 10 11 14 16 టు 19 21 24 26 టు 29 31 టు 33 36 టు 40 43 45 46 49 52 53 టు 65 67 టు 85 87 టు 93 96 97 99 2500 03 టు 14 16 టు 42 44 45 47 49 టు 65 67 టు 69 71 టు 75 77 79 80 84 టు 89 91 టు 96 98 99 2602 03 05 టు 10 10ఎ 11 12 14 టు 16 18 22 24 టు 32 34 టు 37 39 టు 52 54 55 57 58 60 టు 63 65 67 69 70 72 73 77 81 టు 83 85 టు 91 93 టు 95 2700 01 03 04 06 07 09 10 12 13 14 16 టు 19 21 22 23 25 26 28 టు 31 33 టు 62 64 టు 68 70 టు 82 85 టు 88 90 92 93 95 98 98 2800 01 03 09 10 12 15 18 19 22 24 టు 28 30 టు 32 35 టు 43 44 టు 47 49 టు 53 55 టు 67 69టు 73 76 78 80 82టు87 89 91 93 టు 98 2902 టు 04 07 టు 11 13 15 టు 19 21 టు 27 32 34 టు 38 40 41 43 టు 47 49 54 56 టు 59 61 టు 73 74 టు 77 79 టు 81 83 85 టు 90 93 97 టు 3036 41 43 44 46 49 52 53 57 60 63 69 71 80 83 87 88 90 91 93 94 టు 97 99 3100 03 06 12 16 17 20 21 23 25 30 36 44 45 47 49 52 54 56 58 60 61 63 టు 66 70 71 73 74 76 77 టు 80 83 85 88 89 91 92 93 98 3205 టు 10 12 13 15 17 19 21 22 24 25 27 29 టు 38 40 43 47 టు 49 51 టు 53 55 టు 57 62 63 68 74 80 86 87 89 92 99 3300 టు 07 09 టు 12 14 టు 38 40 42 43 45 టు 52 54 టు 61 63 64 66 టు 71 76 78 83 85 టు 88 91 టు 93 96 97 99 3401 04 06 టు 08 10 12 14 టు 16 18 20 21 23 25 26 29 32 35 టు 42 51 52 54 టు 58 62 టు 64 66 67 69 70 74 76 77.

3479 80 82 83 84 87 టు 91 93 95 96 97 3500 1 2 5 6 7 9 10 11 13 15 16 18 21 22 20 25 టు 29 32 34 36 37 39 40 43 44 46 47 50 51 52 54 56 57 58 61 62 64 69 టు 74 79 82 83 87 టు 91 93 94 96 97 98 3600 2 4 5 7 8 10 12 14 16 18 20 21 25 27 31 33 39 41 44 45 49 52 54 55 56 58 టు 61 63 టు 67 71 74 75 77 78 83 84 85 89 టు 98 3701 2 4 5 7 9 10 14 15 17 18 20 21 22 24 25 26 28 టు 35 37 38 40 టు 45 47 టు 63 66 67 72 74 77 79 80 87 92 93 95 97 99 3800 2 3 5 టు 18 20 21 22 24 25 26 28 30 32 35 టు 42 44 45 47 టు 50 55 టు 57 60 టు 70 74 75 79 82 83 84 86 టు 95 97 98 3900 1 3 4 6 7 8 10 12టు 17 19 20 టు 28 30 టు 38 40 టు 45 47 టు 55 57 59 61 టు 63 65 టు 69 71 72 74 టు 76 78 టు 83 85 టు 94 96 99 టు 4001 03 టు 06 08 టు 14 16 టు 35 37 38 40 టు 45 47 టు 51 53 55 56 58 60 టు 65 67 టు 69 71 టు 78 80 82 84 టు 87 90 91 93 టు 97 99 టు 4102 04 టు 08 13 15 20 21 27 29 30 31 33 టు 35 38 టు 48 54 టు 60 61 టు 65 67 69 71 72 78 79 85 86 91 93 96 98 99 4201 02 04 05 07 08 10 టు 19 21 టు 33 35 37 టు 39 41 42 44 45 47 48 51 53 55 టు 57 59 62 65 73 75 93 95 4302 13 21 23 34 35 37 40 టు 44 48 56 57 66 టు 68 74 76 79 91 96 4424 35 41 47 48 51 57 60 61 65 టు 69 71 టు 73 82 83 85 86 96 98 టు 4500 05 07 టు 09 11 13 19 24 31 35 38 39 43 44 46 48 టు 50 52 టు 54 67 71 98 4602 07 13 15 4636 37 47 51 57 59 62 4666.

సీనియర్ బేసిక్ గ్రేడ్ (వెయిటేజ్ లేకుండా)

4668 72 73 75 టు 77 79 82 83 94 97 99 4700.

జూనియర్ బేసిక్ గ్రేడ్ (1958 స్కీము) వెయిటేజితో

4718 టు 22 26 31 32 34 టు 38 40 42 45 టు 48 51 టు 53 55 టు 61 64 66 67 69 టు 72 74 టు 82 84 టు 87 89 టు 91 94 టు 97 99 టు 4807 09 టు 16 18 టు 31 34 44 56 74 83 95 4902 03 10 11 30 37 38 40 టు 44 46 48 టు 51 53 57 టు 60 62టు 73 76 79 82 టు 87 89 92 టు 95 97 టు 5008 12 15 టు 19 21 టు 24 26 టు 33 39 42 43 45 టు 49 51 టు 53 55 56 58 59 61 టు 64 66 టు 72 74 టు 76 78 79 81 టు 84 86 టు 95 97 టు 5116 19 టు 27 29 31 35 36 38 39 40 42 43 44 46 48 టు 51 54 62 67 68 76 81 84 91 93 5200 01 02 05 07 08 10 11 13 టు 16 18 టు 30 32 34 37 టు 41 44 45 48 టు 50 52 టు 57 60 64 65 67 70 72 టు 78 84 86 87 టు 89 90 95 97 టు 99 5301 05 07 12 టు 18 20 22 24టు35 37 39 41 42 45 టు 47 50 51 53 55 టు 60 62 టు 73 75 టు 80 82టు5425 27 టు 30 33టు 51 53 టు 61 63 టు 66 68 70 టు 80 82 83 85 టు 92 94 టు 97 99 5503 టు 07 11 15 టు 17 19 టు 21 24 30 35 36 39 40 44 టు 46 48 టు 50 53 55 56 టు 62 66 67 69 టు 74 76టు 79 83 టు 88 90 92 93 95 97 టు 5600 03 05 06 08 10 12 13 15 టు 23 25 26 28 టు 32 34 35 38 టు 40 42 44 46 5744 45 49టు 54 58 59 62టు 68 70 71 74 81 84 టు 86 88 5791.

ప్రీ బేసిక్ సీనియర్ గ్రేడ్ (1958 స్కీము) వెయిటేజితో

5810 12 టు 22 24 టు 26 28 టు 42 44 టు 50 54 టు 58 63 టు 65 67 టు 78.

సెకండరీగ్రేడ్ టీచర్ (ప్రైవేటు కేండిడేట్,)

5861 85 88 టు 90 97 5900 05 06 08 12 13 15 17 టు 19 21 22 24 టు 26 28 టు 31 33 టు 35 37 41 46 47 49 50 52 టు 54 58 64 65 71 72 72 ఎ 74 79 81 టు 83 86 88 9 91 93 టు 96 97 6000 01 04 06 07 టు 12 14 17 19 టు 21 23 24 28 31 టు 33 34 36 37 38 41 42 44 46 టు 48 50 55 57 58 63 67 70 72 73 74 76 82 85 87 91 టు 96 6102 06 14 16 టు 21 23 26 29 టు 35 37 40 టు 42 51 53 60 61 72 73 75 76 84 85 90 93 ఇ 97 99 6200.

సీనియర్ బేసిక్ గ్రేడ్ (1958 స్కీము, వెయిటేజితో (టీచర్ ప్రైవేటు కేండిడెటు)

6202 (7 12 17 టు 21 26 28 29 33 33 ఎ 39 48 49 52 62ఇ3.

కేరళ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ అరెస్టు

కొట్టాయం ఆస్పత్రిలో చికిత్స

కొట్టాయం, జూన్ 14: అమరావతి నిర్వాసితుల సమస్యపై నేటికి తొమ్మిదిరోజులుగా ప్రాయోపవేశం సాగిస్తున్న కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్‌ను అరెస్టుచేసి, అమరావతినుంచి ఈ ఉదయం ఇక్కడికి తీసుకునివచ్చి జిల్లా ఆస్పత్రిలో చేర్చారు.

అమరావతినుంచి ఆస్పత్రి అంబ్యులెన్స్‌లో తీసుకొనివచ్చారు. పోలీస్ వాన్ దాని వెంట కాపలాగా వచ్చింది. పోలీస్ అంబ్యులెన్స్‌లో ఉన్నారు.

గోపాలన్ ప్రాయోపవేశంపట్ల, రాష్ట్రీయ వ్యవహారమంత్రి థోరణి ఏమీ సమంజసంగా, సహాయకారిగా లేదంటూ, శాసనసభలోని కమ్యూనిస్టు సభ్యులు ఇవాళ సభనుంచి వెళ్ళిపోయారు.

ప్రతిపక్షం నాయకుడు శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్, గోపాలన్ అరెస్టుపై శాసనసభలో విరామ తీర్మానం ప్రతిపాదించ కోరగా సభాపతి శ్రీ కోయా అనుమతి నిరాకరించారు. అంతకుముందు రాష్ట్రీయ వ్యవహారాల మంత్రి శ్రీ పి. టి. చాకో, సంగతి సందర్భాలు వివరిస్తూ ఒక ప్రకటన చేశారు.

గోపాలన్ పరిస్థితి మరీ క్షీణించినందున నిన్నరాత్రి ఒక డాక్టరును, ఇద్దరు నర్సులను అమరావతి పంపామని, తక్షణం వైద్య సహాయం అవసరమని ఆరోగ్యశాఖ సచివులమైన నివేదిక పంపిందని అందుకని డాక్టరును ఇద్దరు నర్సులను కొట్టాయంనుంచి పంపామని శ్రీ చాకో వెల్లడించారు. వాళ్ళతో పాటు పోలీసులు వెళ్లారనికూడా చాకో ఒప్పుకొన్నారు.

"గోపాలన్ ప్రాణాలు కాపాడాలనే ప్రభుత్వంకోరిక. కమ్యూనిస్టు పార్టీ చేతుల్లో ఆయన ప్రాణాలు బలికాకూడదు అంగుకని అవసరమైనది చేయాలని ప్రభుత్వం నిశ్చయించి వైద్య సహాయం అవసరమైతే అది కల్పించాలిన్న భాగ్యత ప్రభుత్వానిది అంతేగాని ప్రభుత్వం చూస్తూ కూర్చోలేదు" అని చాకో చెప్పాగు.

గోపాలన్‌ను పరీక్షు చేయడానికి డాక్టరు నర్సులు, అయన గుడిసెవద్దకు వెళ్ళినప్పుడు చుట్టుప్రక్కల జనం కర్రలు, కొడవళ్ళు పట్టుకొని దౌర్జన్యం చేయడానికి వచ్చారని రాళ్ళుకుప్పే ప్రయత్నం కూడా జరిగిందని, అయినా డాక్టరు ఎలాగో గోపాలన్‌ను పరీక్షించి ఆయన పరిస్థితి చాలా విషమంగా ఉన్నదని అభిప్రాయ పడ్డారని మంత్రి వెల్లడించారు. సభనుంచి వెళ్లిపోయిన కమ్యూనిస్టులు తిరువాత వచ్చారు.

జోషి హత్య కేసులో మరొకని అరెస్టు

ముద్దాయి లందరూ దొరికినట్లు ప్రకటన

హైదరాబాదు, జూన్ 13: జోషి హత్యకేసు ముద్దాయిలలో ఒకడయిన శివజానమ్‌రాయ్ అనే నిజాంను ఉత్తర ప్రదేశ్‌లోని ఘాజిపూరులో అరెస్టు చేసి హైదరాబాదుకు తీసుకునివచ్చారు. ఇతడొక్కడికు పారిపోయాడు.

సిటీ మేజస్ట్రేటు శ్రీమతి దయాదేవి ముందు హాజరు పెట్టారు.

సిటిజన్స్ క్లబ్ యజమాని శ్రీ ఎస్. ఆర్. జోషిని మార్చి 24 న ఐదుగురు కలసి కొట్టి చంపారు. రాయ్ అరెస్టుతో కావలసిన ముద్దాయి లందరూ దొరికారు.

ఎకరం నేలలో 60 మణుగుల గోధుమలు

జైపూరు, జూన్ 12: అజ్మీర్ తాలూకాలోని సార్థన గ్రామపు రైతు, శ్రీ రామ్‌ప్రతాప్ ఏదోడా, ఒక ఎకరం నేలలో 60 మణుగులకు పైగా గోధుమలు పండించి క్రొత్త రికార్డు స్థాపించాడు.

వేలురూకలు పుత్తినాలునాటి, వాణ్యవంతమైన వ్యవసాయసాధనాలు వినియోగించి, శాస్త్రీయమైన ఎరువులను సక్రమంగా వాడుక చేసి అరిడీ ఘనవిజయాన్ని సాధించాడు.

34 మంది మృతి

స్టట్‌గార్ట్, (పశ్చిమ జర్మనీ), జూన్ 13: ప్రాంతీయ రైళ్లు రెండు ఒకదాని నొకటి ఢీకొనడంతో 34 మంది మరణించారు. సుమారు 20 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు.

గ్రామాభివృద్ధి కృషిలో పంచాయతీల బాధ్యత

బుచ్చిరెడ్డిపాలెంలో సంజీవరెడ్డి హెచ్చరిక: కాంగ్రెస్‌లో కలతలపై ఎ. సి. వ్యాఖ్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

నెల్లూరు, జూన్ 14: పంచాయతీలు సవ్యంగా వ్యవహరిస్తేనే గ్రామాలు అభివృద్ధి అవుతాయని, గ్రామాభ్యుదయమే దేశాభ్యుదయమని, శ్రీ యుతులు సంజీవరెడ్డి, అల్లూరి బుచ్చిరెడ్డిపాలెం సభలో హెచ్చరించారు.

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి, పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి గత రాత్రి 2 గంటలకు మెయిల్‌లో ఇక్కడికి వచ్చారు.

నేదునూరు వద్ద శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, ఆకెం సంజీవరెడ్డి, ఎన్. వెంకటరామనాయుడు ప్రభృతులు వారికి స్వాగతం చెప్పారు.

ఉదయం 9 గంటలకు శ్రీయుతులు సంజీవరెడ్డి, అల్లూరి, బ్రహ్మానందరెడ్డి గారలు బుచ్చిరెడ్డిపాలెం వెళ్లారు. అక్కడ కాంగ్రెస్ అగ్రతులు బుచ్చిరెడ్డిపాలెం పంచాయతీ సమితి భవనానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ ఉత్సవసభ శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అధ్యక్షతన జరిగింది.

శ్రీ అల్లూరి ప్రసంగిస్తూ, "బుచ్చిరెడ్డిపాలెం పల్లెగానుండి, పట్నంగాదు. అయినా అనేకమంది ధనవంతులు, పలకుబడిగల పెద్దలుఇక్కడ ఉన్నారు. రాజకీయంగా ఈ గ్రామానికి ఎంతో ప్రాధాన్యంఉన్నది. భారతదేశం పరిపాలకులలో ఒకరైన శ్రీ గోపాలరెడ్డిగారి జన్మస్థానమిదే" అన్నారు.

పంచాయతీ పాలన సంగతి ప్రస్తావించి శ్రీ అల్లూరి ఇలాఅన్నారు:

"ప్రజారాజ్యమంటే, ప్రజలు ఓటివ్వడం మాత్రమేగాదు. ప్రజలకు కావలసిన సౌకర్యాలు కలిగేట్లు చూడడం కూడా. పంచాయతీ కార్యకలాపాలకు మీరు భవనం కట్టుకున్నారు. ఆ భవనం స్థిరంగా ఉండటానికి గట్టి పునాదులున్నవి. అలాగే హిందూదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు పంచాయితీలు. ఈ పునాదులు ఎంత బలంగాఉంటే ప్రజాస్వామ్యం అంత సుస్థిరంగా సౌష్టవంగా ఉంటుంది. గ్రామాభ్యుదయమే దేశాభ్యుదయం. ముందు గ్రామాలు అభివృద్ధికావాలి. ఈ అభివృద్ధి కృషిలో ప్రజలు యావన్మందీ సహకరించాలి. ఇంటినిశుభ్రంగా తీర్చి దిద్దుకోవాలంటే, ఇంటిల్లపాదీ ఎలా కలసికట్టుగా పనిచేసుకొంటారో, అలాగే దేశాన్ని పక్రమంగా పాలించుకొని అభివృద్ధిపరుచుకోడానికి అందరూ అన్యోన్యం సహకరించి కృషి చేయడం అవసరం."

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ఇలా అన్నారు:

"పదిరోజులపాటు ఆంధ్రదేశం తిరిగి వచ్చాను. ఎక్కడికి వెళ్ళినా, కాంగ్రెసు అంటే ప్రజల ఆదరాభిమానాలు స్పష్టంగా వ్యక్తమైనాయి. ఆంధ్రలో పంచాయతీ పాలనకు శ్రీ నీలం సంజీవరెడ్డి పునాదివేశారు. ఇక్కడినుంచి వెళ్ళి కాంగ్రెసుఅధ్యక్షుపదవి చేపట్టాడు యావద్భారతదేశాభి వృద్ధిని దృష్టిలో పెట్టుకొని వారు కృషిచేస్తున్నారు.

"ఇప్పటికి మనం కొంత అభివృద్ధి సాధించాం. ఇంకా విశేషాభివృద్ధి మన దేశం ఎంతో సౌభాగ్యవంతమౌతుంది. మనం చూడలేకపోయినా మన పిల్లలు ఆ సౌభాగ్యాన్ని చూచి మురిసిపోగలరు.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి కాంగ్రెస్‌లో కలతలను గురించి ఇలా చెప్పారు.

"కాంగ్రెస్ అంటే ప్రజలలో అమితమైన ఉత్సాహం ఉన్నది. కమ్యూనిస్టులంటే మనకు భయంలేదు. స్వతంత్రులంటే భయంలేదు కాని మాలో మేమే ఒకళ్లపై ఒకళ్లం రాళ్లు వేసుకుంటూ మేమా ననే నా భయం. ఇలాంటి వైమనస్యాలు, కలతలు తొలగించడానికి శ్రీ సంజీవ రెడ్డి ప్రయత్నిస్తున్నారు. రాజీ కుదిరితే దేశం బాగుపడగలదు."

శ్రీ సంజీవరెడ్డి తమ ప్రసంగంలో గ్రామాభివృద్ధి కృషిలో పంచాయతీల బాధ్యతను వివరించారు. అభివృద్ధికి పన్నులు తప్పవన్నారు. "పన్నులు లేకుండాఉంటే గ్రామాభివృద్ధిజరగదు. పెద్దవారికి పన్నులు వేస్తేగోల.గుడిసెలకు పన్నులు వేస్తే వసూలుకావు. ఇదంతా ఎందుకు ఉన్నది ఉన్నట్లే ఉంచుకొందామని ఊపేక్షిస్తున్నారు. ఇలా అయితే అభివృద్ధి పూజ్యం" అని ఆయన హెచ్చరించారు.

ఈ నాయకులకు పంచాయతీ సమితి స్వాగతపత్రం సమర్పించారు. సమితి అధ్యక్షులు వందనా అర్పించారు.

రష్యా అమెరికాల ముఖాముఖి చర్చలు

వాషింగ్టన్, జూన్ 13: నిరాయుధీకరణ సమస్యపై అమెరికా రష్యా దేశాలు ముఖాముఖి చర్చలను వాషింగ్టన్‌లో వచ్చే సోమవారం నాడు ప్రారంభిస్తాయని నేడిక్కడ అధికారయుతంగా ప్రకటించారు.

నిరాయుధీకరణ సాధారణ సంభాషణలలో పాల్గొనవే దేశాలను గురించి ముఖ్యంగా నిర్ణయిస్తారని తెలుస్తోంది.

భారత పాక్ సంబంధాలు

అమెరికా విదేశాంగ మంత్రితో పాటిల్ చర్య

న్యూయార్కు, జూన్ 14: భారత- పాకిస్తాన్ సంబంధాల విషయమై అమెరికా నాయకులతో జరిపిన చర్చలలో మాట్లాడామని శ్రీ పాటిల్ నేడిక్కడ తెలియజేశారు.

విదేశీ ప్రెస్ క్లబ్‌లో జరిగిన పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ సంబంధాలు అభివృద్ధి చెందడానికి భారత దేశం చూపుతున్న ఆతృతను వారికి వివరించామని భారత పాకిస్తాన్ దేశాలు సైనికులకొరకు అనవసరంగా వెచ్చిస్తున్న సొమ్మును పొదుపునేయవచ్చునని శ్రీ పాటిల్ అన్నారు.

"మాతో స్నేహంగా ఇతర విషయాలలో మాకు చేదోడు వాదోడుగావున్న దేశాలు ఈ విషయంలో మేము అనుసరిస్తున్న మంచిమార్గానికి అండగా నిలవగలవని ఆశిస్తున్నామని శ్రీ పాటిల్ అన్నారు.

సెహూల్ - కెనెడీ సమావేశం విషయమై అమెరికా విదేశాంగ కార్యదర్శి శ్రీ డీన్‌రస్క్ తమకంటేకూడా ఎక్కువ ఆతృత చూపుతున్నట్లు తెలిసిందని చెప్పారు. ఈ అగ్రనాయకు లిద్దరూ కలుసుకొనడంవల్ల ప్రతివారికి ఎంతో మేలు కలుగుతుందని చెప్పామని శ్రీ పాటిల్ అన్నారు.

భారత విద్యాపథకాలకు సమితి విద్యా సంస్థ సహాయం

రు 411 కోట్ల కార్యక్రమం సాఫీగా నెరవేరే అవకాశం: పాఠ్యగ్రంథాలకు విదేశాలచే కాగితంసప్లై

న్యూఢిల్లీ, జూన్ 13: భారత తృతీయ ప్రణాళికలోని విద్యాకార్యక్రమానికి, ఐక్యరాజ్యసమితి విద్యా, వైజ్ఞానిక సంస్థ, సభ్యత్వరాజ్యాలు అదనంగా సహాయం చేయటానికి సమ్మతించటంతో, భారతదేశం తన రు 411 కోట్ల విద్యా కార్యక్రమాన్ని ఏ ప్రయాసలేకుండా నెరవేర్చుకోగలవీ లేర్పడింది.

భారత ప్రభుత్వం యునెస్కో (సమితి విద్యా వైజ్ఞానికసంస్థతో) సభ్యత్వ రాజ్యాలతో జరిపిన చర్చల ఫలితంగా ఈ సహాయం లభించింది.

కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ కార్యదర్శి, శ్రీ పి. ఎన్. కృపాల్ ఇటీవల యునెస్కో ఉన్నతాధికారులతోనూ, సభ్యత్వ రాజ్యాల ప్రతినిధులతోనూ సంప్రతింపులు జరిపి వచ్చారు.

ఆసియా ఆంతటా ఉచిత, నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టటానికి యునెస్కో ఒక 20 సంవత్సరాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. సభ్యత్వ రాజ్యాలు చేయనున్న సహాయం ఈ కార్యక్రమంలో ఒకభాగం. ఈ సహాయం ఆర్థిక రూపేణాగాక అవసర సామగ్రి, తదితర వస్తువుల రూపంలో వుంటుంది.

ఇంతవరకు యునెస్కో వున్నత విద్యాభ్యాసానికి సహాయం చేస్తూ వచ్చింది. అందునా అప్లైడ్ ఫిజిక్స్, టెక్నాలజీకి మాత్రమే సహాయం చేసేది, కాని ఇప్పుడు, యునెస్కో ద్వారా సభ్యత్వ రాజ్యాలు చేసే సహాయంవల్ల ప్రాథమిక, సెకండరీ, విశ్వవిద్యాలయదశలోని విద్యారంగాని లాభం చేకూరుతుంది.

స్కాండి నేవియా రాజ్యాలు, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, తృతీయ ప్రణాళికా కాలంలో భారతదేశానికి ఏటేటా 10,000 టన్నుల కాగితాలు సరఫరాచేస్తవని శ్రీ కృపాల్ తెల్పారు. పాకిస్తాన్‌కు 3,000 టన్నులు, ఇండోనేషియాకు 2,500 టన్నులు, బర్మాకు 1,500 టన్నులు సరఫరా చేస్తాయి.

పాఠ్యగ్రంథాల తయారీకి పశ్చిమ జర్మనీ ఒక ప్రచురణా యంత్రాన్ని పంపటానికి వాగ్దానం చేసింది. ఈ యంత్రం వచ్చే ఏడాది దిగుమతి కాగలదని భావిస్తున్నారు. విద్యామంత్రిత్వశాఖ దీన్ని వాడుక చేస్తుంది.

ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ తీసుకోదలచిన సెకండరీ విద్యాభ్యాసానికి సభ్యత్వ రాజ్యాల సహకారం సమృద్ధిగా లభించనున్నది. యునెస్కో ద్వారా అవి భారత సెకండరీ పాఠశాలల్లో కొరవడిన శాస్త్ర పరికరాలను పంపనున్నాయి.

విశ్వవిద్యాలయాల విషయంలో, కొన్నింటిని అప్‌గ్రేడ్ చేయటానికి సహకరించవలసింది గా భారతదేశంచేసిన ప్రతిపాదనలను పురోభివృద్ధి గాంచిన దేశాలు పరిశీలిస్తున్నాయి. పరిశీలన పూర్తయి, కార్యరూపం దాల్చే పక్షం లో, ఆదేశాలు, ఉపాధ్యాయులు, పుస్తకాలు, తదితర సామగ్రినిపంపి సహాయం చేయనున్నాయి.

యునెస్కో కార్యనిర్వాహక బోర్డు సమావేశంలో, భారతి ప్రతినిధి, శ్రీమతి ఇందిరాగాంధీ, ఆసియా, ఆఫ్రికా రాజ్యాల విద్యా కార్యక్రమాలకు సహకరించవలసిందిగా సభ్యులను తీవ్రంగా అభ్యర్థించారు.

పాకిస్తాన్ ప్రణాళికకు రష్యా శూన్య హస్తం

సోవియట్ వ్యతిరేకులకు సహాయపడే ప్రసక్తిలేదని కరాచీలో రాయబారి ప్రకటన

రావల్పిండి, జూన్ 14: పాకిస్తాన్ రెండవ పంచవర్ష ప్రణాళికకు రష్యా సహాయం చేస్తుందన్న వార్తలను పాకిస్తాన్‌లోని రష్యారాయబారి డా॥ కపిట్సా నేడు ఖండించారు.

సోవియట్ మండలానికి వ్యతిరేకులయిన ఎవ్వరికైనా సహాయం చేయటమనే పద్ధతి రష్యాకు లేదనికూడా ఆయన చెప్పారు.

పాకిస్తాను పంచవర్ష ప్రణాళిక రెండవ సంవత్సరానికిమాత్రమే ప్రపంచ బ్యాంకు రాజ్యకూటమి సహాయంచేస్తుందన్న విషయం తెలిసిన దగ్గరనుంచి పాకిస్తాన్ పత్రికలు రష్యా తమదేశానికి పెద్దఎత్తున సహాయం చెయ్యబోతున్నదని వ్రాయటం మొదలుపెట్టాయి. అంతేకాక పాకిస్తాన్ ఉన్నతాధికారవర్గం ఒకటి యింకు నిమిత్తము మాస్కోకు పోతున్నదనికూడా ఈ పత్రికలు ప్రకటించాయి.

ఈ వార్తలను సోవియట్ రాయబారి ఖండించారు. ఎవరికిపడితే వారికి సహాయం చేయడం తమ పద్ధతికాదని ఆయన అన్నారు.

సైనికకూటాలనుండి తొలగితే సహాయం

పాకిస్తాన్ తటస్థవిధానాన్ని అనుసరిస్తే పాకిస్తానుకు ఆర్థికసహాయం చేసే విషయం రష్యా పరిశీలిస్తుందని ప్రధాని శ్రీ కృష్చేవ్ పాకిస్తాను సహజసంపదల శాఖమంత్రి శ్రీ ఘుట్టోకు చెప్పాని డా॥ కపిట్సా మ్యూరేలో "పాకిస్తాన్ టైమ్స్" పత్రిక విలేఖరికి చెప్పారు.

శ్రీ ఘుట్టో మాస్కో వెళ్లి వుండినారు.

సోవియట్ వ్యతిరేకవప్పందాలనుండి ఉపసంహరించుకుంటే పాకిస్తాన్ అన్ని రంగాలలో చాలా అనుకూలమైన షరతులపై రష్యా సహకారాన్ని పొందగలదని డా॥ కపిట్సా చెప్పారు.

వాషింగ్టన్‌నుండి తిరిగివచ్చిన పాకిస్తాన్ ఆర్థికమంత్రి శ్రీ పోయిబ్ "స్వేచ్ఛావ్యాపారంలో నాకు విశ్వాసమెక్కువ. కనుక రష్యానుండి సహాయం కోరడానికి నేను సుముఖంగా లేను" అని విమానాశ్రయంలో ప్రకటించారు. అయినా శ్రీ పోయిబ్ అభిప్రాయాలు పాకిస్తాను ప్రభుత్వ అభిప్రాయాలుగాగుం.

శ్రీ పోయిబ్ ప్రకటనకు ఒకనోటు మంగుగా 'రష్యా సహాయ ప్రతిపాదన చేసే పాకిస్తాన్ జాగ్రతగా పరిశీలిస్తుంది' అని పాకిస్తాన్ పరిశీలనమంత్రి శ్రీ ఎ. కె. ఖాన్ చెప్పారు.

బీహార్ లో వరదలు

కొన్నిగ్రామాల ముంపు

పాట్నా, జూన్ 13: గత 4,5 దినాలలో కుండపోతగా వర్షం కురిసినందున ఉరవడిగా ప్రవహించే భాగమతి నది ఉప్పొంగుతున్న దని ఖాగ్రియానుండి వార్తలందాయి. 4 దినాలలో ఈ నదిలో నీటిమట్టం 7 అడుగులు పెరిగిందని, అయితే నీటిమట్టము అపాయగుర్తుకు లోపుగానే వుందని తెలుస్తున్నది. బుతాహిబాలన్ నది ఉప్పొంగి పుల్వారాస్ థానాలోని కొన్ని గ్రామాలను ముంచివేసిందని ధార్భంగనుండి వచ్చిన వార్త తెల్పుతున్నది.

ఒరిస్సాలో నదులపొంగు

కటక్, జూన్ 13: ఒరిస్సాలో మహానది దిగువప్రాంతంలో త్వరితగతిని ఉప్పొంగుతున్నదని అధికార వార్తల వల్ల తెలుస్తున్నది.

గత మూడు దినాలుగా ఎగువ ప్రాంతంలో కుంభవర్షం కురియడం, నేటి ఉదయం 9 గంటలనుండి హీరాకుడ్ రిజర్వాయర్ నుండి 4 లక్షల కుసెక్కుల నీటిని వదలుతుండడము వల్లనే మహానది దిగువప్రాంతంలో ఉప్పొంగుతుండటానికి కారణమని తెలుస్తున్నది.

నిన్న ఉదయం రిజర్వాయర్ నుండి 1 లక్షకు సెక్కుల నీటినివదిలిపెట్టారు. రిజర్వాయర్ లోకి నీళ్లు ఎక్కువగా వస్తున్నందున అధికారులు ఎక్కువ నీటిని వదిలిపెడుతున్నారని ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీ యస్. కె. పాలిట్ చెప్పారు.

బ్రాహ్మని, బైతరణి నదులు కూడా ధృతగతిని ఉప్పొంగుతున్నవని తెలియ

సుఖజీవిత సేవ

భారత "సిద్ధవైద్య మహిమ" మన దేశసిద్ధుల పాటి లేనికీర్తికి ఒక తార్కాణము.

"మేల్ మాయిల్ మందు"

ప్రపంచములో ప్రఖ్యాతిగాంచిన మేహ, క్షయరోగ నివారిణి - భయంకరమైన మేహ వ్యాధివల్ల కష్టపడువారలకు పునర్జన్మ నిచ్చు అద్భుత సంజీవ - మేహరోగ నివారణ సూత్రం, దివ్యౌషధము.

డా॥ కే. టి. కృష్ణమూర్తి ఆచారి & సన్సు,
522 మేల్ మాయిల్, (P. O.) N. A. Dt. (S. India)

శ్రేష్ఠమైన బ్యాంకింగు విధానము

* పిగ్మీ (అల్ప మొత్తములు)
* క్యుములేటివ్
* ఇన్‌వెస్టర్స్ ఏజెన్సీ
* లక్ష్మీ క్యాష్ సర్టిఫికేట్లు
* సిండికేట్ బ్యాంక్ క్యాష్ సర్టిఫికేట్లు
* సేఫ్ డిపాజిటు లాకర్లు
* విద్యార్థులకు, ధర్మసంస్థలకు ప్రత్యేక సదుపాయాలు

అన్ని విధములైన యితర బ్యాంకింగు వ్యాపారములు

విస్తరించివున్న 141 బ్రాంచీలు నేర్పుగా జరుపును.

సిండికేట్ బ్యాంక్

ది కెనరా ఇండస్ట్రియల్ అండ్ బ్యాంకింగు సిండికేట్ లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు: ముకుంద నివాస్, ఉడిపి.
(స్థాపితము: 1925)

అందరి మన్ననలను పొందినవి

TRAYONS

"ట్రియాన్స్" రేయాన్ నూలుతో చేయబడిన వస్త్రములు అందరు యిష్టపడెదరు. "ట్రియాన్స్" రేయాన్ నూళ్లు, శాస్త్రీయ పద్ధతిన ఇండియాలో యీ విధముగా తీయు వానిలోకెల్ల మొదటివి. ధర సరసము. ఎక్కువ మన్నిక. ఆకర్షణీయమైన దుస్తులకు తగినవి.

ట్రియాన్స్ రేయాన్ నూళ్లు 100, 120, 150, 300 నెంబర్లలో తయారగుచున్నవి.

ప్రాకస్తులు:

రెయాన్ ట్రేడర్స్ ప్రైవేట్ లిమిటెడ్

నెం. 61, శంకుదాస్ వీధి, మద్రాసు-1

ఫోన్ నెంబరు: 21641 తంతి: 'CELYARN'

బ్రాంచీలు:

ఫోన్: 253 తంతి: 'CELYARN' 63/416, పెయినేరోడ్, పెద్దాపేట, సేలం.
ఫోన్: 598 తంతి: 'CELYARN' 114/A, సౌత్ మాసి వీధి, మదురై.
ఫోన్: 3441 తంతి: 'RAYONS' యూనైటెడ్ ఇండియా బిల్డింగ్, అవనాషి రోడ్, కోయంబతూరు.

బ్యాంక్ ఆఫ్ బరోడాలో

రికరింగ్ డిపోజిట్ అక్కౌంట్

ప్రతి నెల

పొదుపు చేయుటకు

మీకు సహాయపడుతుంది

నిలవ చేసే కాలము మీ సదుపాయమును బట్టి నిర్ణయించుకోగలరు!

మీకు అనువైన పై రెండు అవకాశము లాలమును పొందుటకైనా మీరు బ్యాంక్ ఆఫ్ బరోడాలో ఒక రికరింగ్ డిపోజిట్ అక్కౌంటును ప్రారంభిస్తామని ఆశకొంటారు. ఇలాచేస్తే, మీరు ప్రతి నెల కొంత కనీసపు మొత్తము పొదుపుచేయగలరు మరియు మీకు యింకా యింకా పొదుపుచేసే అలవాటు అవుతుంది. మీరు పొదుపుచేసిన మొత్తముపై వార్షిక 4% వారీగా రక్షవడ్డీ వస్తుంది. ఇంకా, మీ యిష్టము వచ్చినట్లు 40 రేక 51 రేక 120 నెలల కాలమునకు డబ్బును పెట్టుచేయవచ్చును!

అంతేకాక, అవసరము వచ్చినప్పుడు, మీరు పెట్టిన మొత్తము డబ్బులో 90 % వరకు అప్పు తీసుకోవచ్చును!

కనుక, రు. 10 అంత తక్కువ మొత్తముతో రేక పడేసి రూపాయలు పొదుపు చేస్తూ రు. 500 వరకు వేసే రికరింగ్ డిపోజిట్ అక్కౌంటును నేడే ప్రారంభింతురు. మీరు ఎంత మొత్తమును పొదుపుచేయదలచుకొన్నా, ప్రతి నెలా అదే మొత్తము వేయాలి.*

ఇంత ప్రారంభిస్తే	40 నెలలో మీకు వచ్చే మొత్తము	51 నెలలో మీకు వచ్చే మొత్తము	120 నెలలో మీకు వచ్చే మొత్తము
రు.	రు.	రు.	రు.
10	428	556	1477
50	2140	2780	7385
100	4280	5560	14770
500	21400	27800	73850

* మీరు బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క ఏ బ్రాంచిలోనైనా డబ్బు కట్టవచ్చును. ఏ ఛార్జీలు లేకుండా ఆ మొత్తము మీ బ్రాంచిలో మీ అక్కౌంటుకు జమకట్టబడుతుంది!

ఇంకా వివరములకు మీ దగ్గరలోనున్న బ్రాంచి ఆఫీసును సంప్రదించండి

ది బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్

(1908 సం॥ లో స్థాపితము)

హెడ్ ఆఫీసు: బరోడా

బ్రాంచీలు: భారతదేశములో 145 కు పైగా మరియు తూర్పు పాకిస్తాన్, లండన్, మరియు బ్రిటిష్ ఈస్టు ఆఫ్రికాలో బ్రాంచీలు కలవు

కొయినా ప్రాజెక్టుకు కృష్ణనీరు ఆపేట్టు

మహారాష్ట్ర ప్రభుత్వం చర్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 12: వర్షాకాలం ఆరంభమవడంతో కోయినా విద్యుత్ ప్రాజక్టు రిజర్వాయరు ప్రాంతంలో కృష్ణా ఆయకట్టులోనీటిని మహారాష్ట్ర ప్రభుత్వం ఆపుచేయడం ప్రారంభించినట్లు ఇక్కడ విశ్వాసనీయంగా తెలుస్తోంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఒక ప్రకటనచేస్తూ, ఈ విధమయిన ఆపుదల వల్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలకు నదీజలాలపై నల హక్కుకు చాలా భంగకరంగా వుంటుందని, ముఖ్యంగా కృష్ణాజిల్లా ప్రజలకు చాలానష్టమని అన్నారు. ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి తెలియజేసి, రాష్ట్రప్రజలకు విఘాతమయిన నష్టము కలుగకుండా చూడాలని శ్రీ గోపాలకృష్ణయ్య విజ్ఞప్తి చేశారు.

సోషలిస్టుపార్టీ "ఉబ్బసపు రోగి"

హైదరాబాదు, జూన్ 13: ఒరిస్సా ఎన్నికలలో సోషలిస్టు పార్టీపట్ల పోటర్లు చేసిన నిర్ణయం ప్రస్తావిస్తూ శ్రీ లోహియా, తమ పార్టీ ఒక "ఉబ్బసపు రోగి" వంటిదని పోల్చారు.

"వ్యాధి నయం చేసుకోవడానికి ఖర్చు పెడుతోంది. ఇదీ మా స్థితి" అన్నారు. ప్రస్తుతకాలంలో వున్న "చెడు" వల్ల బాధపడుతున్నామని, తమ హృదయం తిరువాత రాగలదని అయితే అందుకు ఓర్పు వుండాలని సూచించారు.

కాంగ్రెస్ అఖండ విజయానికి నాంది

ఒరిస్సా ఎన్నిక ఫలితాలపై ఆంధ్ర ముఖ్యమంత్రి వ్యాఖ్య

హైదరాబాదు, జూన్ 13: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ఒరిస్సాలో కాంగ్రెసు పక్షానికి ప్రాప్తించిన అఖండ విజయాన్ని ప్రశంసిస్తూ, జరిగిన ఎన్నికలలో కాంగ్రెసు అఖండవిజయానికి ఇది నాంది ప్రస్తావన గలదన్నారు. ప్రస్తుత పరిస్థితులలో అధికారాన్ని నిర్వహించడానికి కాంగ్రెసుపక్షం ఒకటే సరయిన పక్షమని ప్రజలు నమ్ముతున్నట్లు ఈ ఎన్నిక ఫలితాలు మరొకసారి ఋజువుచేశాయన్నారు.

ఒరిస్సాలో కాంగ్రెసుకు సంప్రాప్తించిన విజయానికి అందుకు కారకులయిన వారందరినీ అభినందిస్తూ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మల్లిపూడి పల్లంరాజు అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షునికి తంతిని పంపించారు.

99 సార్లు రక్తదానం చేసిన జవాను

లఖ్నో, జూన్ 12: ప్రభుత్వి రక్త నిల్వాగారంలో పనిచేస్తున్న జవాను, శ్రీ కల్లూఖాన్, గత 17 సంవత్సరాల నుండి ఇప్పటికి 99 సార్లు రక్తదానం చేశాడు. ఇప్పుడతని వయస్సు 50 సంవత్సరాలు. అతడు నా నాటికి దృఢమైన తీరుతో వున్నాడు. త్వరలో 100 వ సారి కూడా రక్తం దానం యివ్వటానికి ఎదురు చూస్తున్నాడు.

మొదటిసారి రక్తదానం చేసినప్పుడు అతని బరువు 138 పౌన్లు. నేడు అతని బరువు 144 పౌన్లు.

బస్సు ప్రమాదం

ఆరుగురి మృతి

29 మందికి గాయాలు

ఋషీకేష్, జూన్ 13: చంబాటో పెహారినుండి వెడుతున్న బస్సు నిన్న పడిపోయినందున ఆరుగురు మరణించారు. 29 మంది గాయపడ్డారని నేడిక్కడికి వార్తలందాయి. డ్రైవరు, ఒక ప్రయాణికుడు అక్కడికక్కడే మరణించారు. గాయపడినవారిని ఆస్పత్రికి తీసుకవెళుతుండగా మరొకరు మరణించారు. తరువాతి మరో ముగ్గురు మరణించారు.

కాంగో ప్రభుత్వంలో షోంబేకు మంత్రిత్వం

పార్లమెంటు పునరుద్ధరణ సమస్యపై కసబూ; గిజెంగా ప్రతినిధుల చర్య

లియొపాల్డ్‌విల్లే, జూన్ 13: కాంగో కేంద్ర ప్రభుత్వంలో కటాంగా అధ్యక్షుడు షోంబేకు మంత్రిపదవి ఇస్తారని అభిజ్ఞవర్గాలవారన్నారు. బ్రసెల్స్, మిలాన్‌లలో కటాంగా ప్రతినిధులతో కేంద్ర ప్రతినిధి చర్చించినపిదప ఈ వార్త తెలిసింది. ఉభయ ప్రభుత్వాలు ఇందుకు ఆమోదించాయట.

గిజెంగా ప్రభుత్వ మంత్రులిద్దరు కాంగో పార్లమెంటు పునరుద్ధరణ గురించి కేంద్ర ప్రతినిధులతో లియొపాల్డ్‌విల్లేలో సంప్రతిస్తున్నట్లు సమితి ప్రతినిధి ఒకరు తెలిపారు. సమితి ఉన్నతాధికారులతో కూడా వీరిద్దరూ నేడు సంభాషిస్తున్నారు.

మటాడి దేవులో 100 మంది నిరాయుధులైన సైబీరియన్ పోలీసులను ఉంచడానికి కాంగో ప్రభుత్వంతో వప్పందం చేసుకున్నట్లు సమితి ప్రకటించింది.

కాంగోపై సమావేశం ఒకటి జరపాలన్న ఘనా ప్రతిపాదన గురించి భారత్-ఘనా ప్రభుత్వాలకు అభిప్రాయభేదాలు లేవని భారత్ విదేశాంగశాఖ ప్రతినిధి ఢిల్లీ నేడు న్యూఢిల్లీలో చెప్పారు. కాంగో పరిస్థితి చక్కబడుతోందని, ప్రత్యేకంగా కాంగో సలహా సంఘం ఒకటి ఏర్పాటైందని, శ్రీ నెహ్రూ తమ లేఖలో పేర్కొన్నట్లు వివరించారు.

కాంగో సైన్యానికి అమెరికా పద్ధతి యూనిఫారాలు సరఫరా చేస్తున్నట్లు కాంగోలో వార్తాసంస్థ ప్రకటించింది.

మలయా త్వరలో మరొకదళాన్ని కాంగోకు పంపుతుందని మలయా రక్షణ శాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

పిల్లుల పెంచే భార్యపై విడాకులకు దావా

న్యూయార్క్, జూన్ 13: శ్రీమతి జాన్ విల్సన్ తన చికాగో భవనంలో 24 పిల్లులను పెంచుతున్నది. ఆమె భర్తకు పిల్లుల పాడగిట్టదు. ఆమె వీటిని వెళ్ళగొట్టటానికి నిరాకరించిందనే కారణంతో అతడు విడాకుల కోసం దావా వేశాడు.

భర్త అనురాగం సన్నగిల్లటంతో ఆమె పిల్లుల పెంపకం మొదలు పెట్టిందని శ్రీమతి విల్సన్ తగవు న్యాయవాది జడ్జీకి విన్నవించాడు.

పిల్లులను తీసివేయటానికి ఆమె వప్పుకోవటంతో తిరిగి భర్త ఆమెతో కలిసి జీవించనున్నాడు.

ఆజాద్ కాశ్మీర్‌లో ఎన్నికల తంతు

రావల్పిండి, జూన్ 13: ఆజాద్ కాశ్మీర్‌లో ప్రజల స్వయం నిర్ణయాధికారాన్ని అమలు జరుపుటకోసం ఆజాద్ కాశ్మీర్ అధ్యక్షుడు కె. హెచ్. ఖుర్షీద్ వీలు కలుగజేయటం లేదని కాశ్మీరు ముస్లిం మహాసభ కార్యదర్శి శ్రీ గులాం దీన్ వాని ఒక ప్రకటనలో ఆరోపించారు. ఆజాద్ కాశ్మీర్ అధ్యక్షుడదవికి జరుగనున్న ఎన్నికను కేవలం ఒక "తమాషాగా" తయారుచేయడం ఇంగుకు నిదర్శనమని, తానే పోటీలేకుండా ఎన్నికయేందుకుగాను తతిమా అభ్యర్థులందరినీ ఏదో విధంగా అనర్హులుగా ప్రకటింప చేశాడని ఈయన వివరించారు. ఆజాద్ కాశ్మీరులో జరుగుతున్న చర్యలను ఆపుచేయించాలని దిగా పాకిస్తాన్ ప్రభుత్వాన్ని కోరారు.

న్యూఢిల్లీ, జూన్ 13: రాష్ట్రపతి శ్రీ వి. వి. కృష్ణమాచారిని రాజ్యసభకు నామినేట్ చేసినట్లు నేడిక్కడ ప్రకటింపబడింది. వారు ఇదివరలో ప్రణాళికా సంఘానికి ఉపాధ్యక్షులుగా పనిచేశారు.

1901 నుంచి అభివృద్ధిలేని గుడివాడ ఆసుపత్రి

ఆరోగ్యమంత్రికి పరప్రముఖుల అభ్యర్థన

(స్వకీయ విలేఖరి)

గుడివాడ, జూన్ 10: ప్రస్తుతం గుడివాడ జనాభా 45,000 రోజూ వచ్చిపోయేవారు మరి ఇంతమంది వుంటారు. 1960 లెక్కలనుబట్టి గుడివాడ ఆసుపత్రిలో రోజుకు సగటున 435 మంది "అవుట్ పేషెంట్లు" పాలుకు 2041 మంది "ఇన్ పేషెంట్లు" చికిత్స పొందుతున్నారు. కాని ఆసుపత్రి మాత్రం 1901 లో నెలకొల్పినప్పుడు ఎలావుందో ఇప్పుడూ అలాగేవుంది. మార్పులేదు. ప్రభుత్వం 30 మంచాలు మంజూరుచేసినా 18 మంచాలకు మించి ప్రక్కలే అవకాశంలేదు.

ఈ విషయాలను ఆసుపత్రి సంఘం సభ్యులు శ్రీయుతులు కాజ వెంకట్రామయ్య, జి. వి. అప్పారావు రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. జి. రాజు నిన్న ఇక్కడకు వచ్చినప్పుడు కలుసుకొని వివరించారు. ప్రభుత్వం ఈ ఆసుపత్రిని అభివృద్ధి చేయాలని కనీసం ఎక్స్‌రే, టి. బి. క్లినిక్ వగైరా సౌకర్యాలు కలిగించాలని విజ్ఞప్తి చేశారు.

హోమియో కళాశాల

రాష్ట్ర హోమియోపతి కాలేజీ, ఆసుపత్రి సంఘం అధ్యక్షులు శ్రీ యం. ఆర్. అప్పారావు, ఉపాధ్యక్షులు శ్రీ కళారి సత్యనారాయణరావు, వైస్-ప్రిన్సిపాల్ డాక్టర్ యం. కుటుంబరావు, యం. వి. యన్. బ్రహ్మానందం గార్లు అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డిని, మంత్రులు శ్రీ పి. వి. జి. రాజు, సత్యనారాయణ రాజు, బ్రహ్మానందరెడ్డిగార్లను కలుసుకొని గత 20 ఏళ్లుగా ప్రభుత్వం చేసిన కృషిని వివరించి ప్రభుత్వ సహాయానికి విజ్ఞప్తిచేశారు. కాలేజీ అభివృద్ధికి ప్రిన్సిపాల్ డాక్టర్ గుర్రాజు తదితరులు చేసిన కృషిని ప్రశంసిస్తూ సాధ్యమైనంత వరకు సహాయం చేయడానికి వాగ్దానం చేశారు.

గుడివాడ డివిజన్ రైసుమిల్లర్ల సంఘం తరపున ఉపాధ్యక్షులు శ్రీ ఆడుసుమిల్లి సుబ్బారావు, వి. వెంకటయ్యగార్లు అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డిని కలుసుకొని మిల్లుపనివారల హాజరు పట్టీమీద ఆధారపడి వ్యాపారాన్ని మదింపు వేయడంవల్ల చిక్కులను వివరిస్తూ వినతిపత్రం సమర్పించారు. ఈ పద్ధతిని విరమింపజేయాలని కోరారు.

దేశభాషల్లో న్యాయశాస్త్ర పదజాలం సృష్టించే యత్నం

శ్రీ సి. పి. సిన్హా అధ్యక్షులుగా పదిమందితో స్థాయి సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 13: భారతీయ భాషలన్నింటిలోను ప్రామాణికమైన న్యాయశాస్త్ర పదకోశాలు తయారు చేసి, దస్తావేజులను హిందీభాషలోకి అనువదించు యావత్ కార్యాన్ని దానికి సంబంధించిన పథకాన్ని అమలు చేయుటకు న్యాయశాస్త్ర నిపుణులతో భారతి ప్రభుత్వ శాశ్వత సంఘాన్ని నియమించింది.

అస్సాం హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ సి. పి. సిన్హా ఈ సంఘానికి అధ్యక్షులుగా వుంటారు. వీరు ఈపదవిని స్వీకరించడానికి వచ్చే నెల మధ్యకాలంలో ఢిల్లీ వస్తున్నారు.

రాజ్యాంగంలోని 344 వ సూత్రంలో క్లాజు (1) ననుసరించి రాష్ట్రపతి ఉత్తర్వు రీత్యా ఈ అధికార భాషా (కాసన) సంఘం ఏర్పాటు చేయబడింది.

ఈ సంఘంలో యింకా ఉపాధ్యక్షులు, ఒక కార్యదర్శి 15 మంది సభ్యులు వుంటారు.

శ్రీ బి. జి. ముర్దేశ్వరి ఉపాధ్యక్షులుగా వుంటారు. శ్రీ బాలకృష్ణ కార్యదర్శిగా పనిచేస్తారు.

'గోడలు లేని బహిరంగ జైలు'

కేరళలో ఏర్పాటు

త్రివేండ్రం, జూన్ 13: కేరళ రాష్ట్ర వ్యవహారాల మంత్రి శ్రీ పి. టి. చాకో శాసనసభలో నేడొక ప్రశ్నకు వ్రాతపూర్వక సమాధానమిస్తూ త్రివేండ్రం జిల్లాలో 'బహిరంగజైలు'ను ప్రారంభించాలని ప్రభుత్వం నిశ్చయించిందన్నారు. దీనికొరకు ఒక రబ్బరు తోటాన్ని కేటాయించి అందులో మంచి స్వభావంకల 200 మంది ఖైదీలను పనిచేయుటకు విడిచి పెడ్తారు. చెడుప్రవర్తన కనిపించిన వెంటనే అటువంటివారిని తిరిగి మామూలు జైలుకు పంపుతారు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ 1960 జూన్ 1 వ తేదీవరకు అనుమానాస్పదమయిన పరిస్థితులలో 74 మంది చనిపోయారని శ్రీ చాకో తెలియజేశారు.

హోటల్లో దిగిన స్త్రీలనుచెరచేయత్నం

సబ్ ఇన్‌స్పెక్టర్ సస్పెన్షన్; మేజిస్ట్రేట్ నడవడికి

విచారణకు హైకోర్టు ఉత్తర్వు

ఎర్నాకుళం, జూన్ 12: హోటల్‌లో బస చేస్తున్న యిద్దరు స్త్రీలను చెరచ ప్రయత్నించినందుకు మట్టంచెరి సబ్-ఇన్‌స్పెక్టరీను ఎర్నాకుళం డి. యస్. పి. విచారణానంతరం తాత్కాలికంగా ఉద్యోగంనుండి తొలగించారు.

కొచ్చిన్ సబ్-మేజిస్ట్రేట్, ఈ సబ్-ఇన్‌స్పెక్టర్ జూన్ 2 వ తేదీ రాత్రి తాముంటున్న హోటల్ గది తలుపులు దౌర్జన్యంగా తెరిచి తమను చెరచ యత్నించారని పై ఇద్దరు స్త్రీలు ఆరోపించారు.

కొచ్చిన్ సబ్-మేజిస్ట్రేటు నడవడి కనుగుర్చి విచారించవలసిందిగా కేరళ హైకోర్టు ఎర్నాకుళం సెషన్స్ జడ్జిని కోరింది.

నావికులుగా వుంటున్న తమ అమెరికన్ నీగ్రో భర్తలను కలుసుకోడానికి ఈ స్త్రీలు కలకత్తానుండి యిక్కడకు వచ్చారట.

ఈ స్త్రీలు దొంగవస్తువుల చెరవేసే వాళ్లని తెలిసి వారుంటున్న గదిని సోదా చేయడానికి వెళ్లామని సబ్-ఇన్‌స్పెక్టర్, సబ్-మేజిస్ట్రేటు విజ్ఞాపనను పంపుకున్నారని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ చెప్పారు.

హైదరాబాదు, జూన్ 12:—

శ్రీయన్, బి. వి. శంకరరావును కీ॥ శే॥ శ్రీ యం. ఎస్. రామచంద్రరావు స్థానే ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రెండవ గవర్నమెంటు ప్లీడరుగా నియమించారు. వీరు అయిదేళ్లు లేదా 60 ఏళ్లునిండేవరకు పదవిలో వుంటారు.

Printed and Published for Nageswara Rao states (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor: Sambhu Prasad
Phone: Madras 2544 & 21747 Hyderabad: 5703.